తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు

ఎడిటర్ : బొల్లెపాక రాజేష్

తెలుగు దిన పత్రిక

సంపుటి : 2 | సంచిక : 283 | ఆదివారం | 09 - 03 - 2025 | పేజీలు : 8 | వెల : 5.00 | www.telanganamuchatlu.in


## మహిళాభ్యున్నతికి కట్టుబడి ఉంది

**గుజరాత్, తెలంగాణ ముచ్చట్లు :**



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహి ళందరికీ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శుభాకాంక్షలు తెలిపారు. మహిళాభ్యున్నతికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పా రు. కోట్లాది మంది తల్లులు, సోదరీ మణులు, ఆడకూతుళ్ల ఆశీస్సులు తన లైఫ్ అకౌంట్‌లోకి వచ్చి చేరాయని, నిరంతరం వారి ఆశీస్సులు పెరుగూతునే ఉన్నాయని, ప్రపం చంలో తనకం టే ధనవంతుడు మరొకరు లేరని మోదీ అన్నారు. మహిళా దినోత్సవంలో భాగంగా గుజరాత్‌లోని నవసరి జిల్లాలో జి-సఫల్, జి-మిత్రతో సహా పలు పథకాలను ప్రధాని ప్రారంభించారు. లఖ్‌పతి దీదీలతో సంభాషించారు. ఈ కార్యక్రమంలో గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటే ల్, కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పటేల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధాని మాట్లాడుతూ, మహిళా దినోత్సవం రోజు గుజరాత్ సఫల్, గుజరాత్ మిత్రా పథకాలను ఇక్కడి.. ■ మిగతా 4లో..




# ప్రభుత్వ స్థలాలు అమ్మకాలే.. దిక్కా?

- ▶▶ కాంగ్రెస్ సర్కార్ నిధుల సమీకరణపై దృష్టి పెట్టింది.
- ▶▶ తెలంగాణ ప్రభుత్వం గచ్చిబౌలిలో 400 ఎకరాల భూమిని వేలం వేయాలి
- ▶▶ ఎకరం ధర 50 కోట్ల రూపాయల నుంచి 100 కోట్ల రూపాయల వరకు పలుకుతోంది.
- ▶▶ సుమారు 30,000 కోట్ల రూపాయల ఆదాయాన్ని సమీకరించాలి..?

**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు :**

తెలంగాణలో బీఆర్ఎస్ సుమారు పదేళ్లు అధికారంలో ఉంది. అప్పులు, సప్పులు చేసి ప్రజలకు కనిపించేలా అభివృద్ధి చేసింది. అయితే ఉద్యోగాల విషయంలో నిర్లక్ష్యం వహించడం, ఆ పార్టీ నేతల అరాచకాలు పెరిగిపోవడంతో 2023 నవంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌ను ఆదరించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ నేతలు ఆరు గ్యారంటీ హామీలతోపాటు 420 హామీలు ఇచ్చారు. ఇవి కూడా ప్రజలను ఆకర్షించాయి. అయితే అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పిన నేతలు, ఇప్పుడు ఏడాది దాటినా మహిళలకు ఉచిత బస్సు, గృహజ్యోతిలో భాగంగా 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500లకే గ్యాస్ సిలిండర్, రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ మినహా మరే హామీలు అమలుకావడం లేదు. ఇందుకు కారణం కూడా ఉంది. ప్రభుత్వం వద్ద డబ్బులు లేవు. దీంతో హామీల అమలుకు రేవంత్‌రెడ్డి సర్కార్ వెనకాముందు ఆలోచిస్తోంది. దీంతో విపక్షాలు ఎన్నికల హామీలపై నిలదీస్తున్నాయి. మరోవైపు ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతోంది. ఇలాంటి తరుణంలో కాంగ్రెస్ సర్కార్ నిధుల సమీకరణపై దృష్టి పెట్టింది. నిధులు ఉంటే పథకాలు అమలు చేయవచ్చన్న ఆలోచనతో కీలక నిర్ణయం తీసుకుంది. గచ్చిభౌలిలోని 400 ఎకరాల భూమిని వేలం వేయాలని నిర్ణయించింది. ఈ భూమి హైదరాబాద్‌లోని కంచ గచ్చిబౌలి గ్రామంలో సర్వే నంబర్ 25(ఖ) పరిధిలో ఉంది. ఇది సైబరాబాద్‌లోని ఒక ప్రధాన వాణిజ్య, ఐటీ కేంద్రంలో భాగం. తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ఈ వేలం ప్రక్రియను నిర్వహిస్తోంది, దీని ద్వారా అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన సుస్థిర మాస్టర్ ప్లాన్ లేఅవుట్‌ను రూపొందించి, దశలవారీగా భూమిని విక్రయించాలని లక్ష్యంగా పెట్టుకుంది. భూముల వేలం ద్వారా సుమారు 30,000 కోట్ల రూపాయల ఆదాయాన్ని సమీకరిం చాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ నిధులను హామీలు నెరవేర్చడం తోపాటు కొత్త పథకాలు ప్రారంభించేందుకు, వివిధ అభివృద్ధి కార్యక్రమా కోసం ఉపయోగించను న్నారు. ఈ భూములు గతంలో ఎ౦ఓ౦ భారత్‌కు సంబంధించినవిగా చెప్పబడుతున్నాయి. ప్రస్తుతం, ఈ ప్రాజెక్టు కోసం కన్సల్టెంట్‌లను ఎంపిక చేసేందుకు బిడ్డింగ్ ప్రక్రియ ప్రారంభమైంది. గచ్చిబౌలిహైదరాబాద్‌లోని ఒక కీలక ప్రాంతం, ఇక్కడ హైటెక్ సిటీ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ వంటి ప్రాంతాలకు సమీపంలో ఉండటం వల్ల ఈ భూమికి గణనీయమైన విలువ ఉంది. ఈ చర్యపై కొందరు ఆర్థిక వనరుల సమీకరణకు మంచి అవకాశంగా చూస్తుండగా, మరికొందరు భవిష్యత్ పరిశ్రమల కోసం భూమిని కాపాడాలని వాదిస్తున్నారు. గచ్చిబౌలి హైదరాబాద్ లోని ఒక ప్రధాన ఐటీ, వాణిజ్య కేంద్రంగా ఉండటం వల్ల భూమి ధరలు చాలా ఎక్కువగా ఉంటాయి. సాధారణంగా, గచ్చిబౌలిలో వాణిజ్య ప్రాంతాల్లో ఎకరం ధర 50 కోట్ల రూపాయల నుంచి 100 కోట్ల రూపాయల వరకు పలుకుతోంది. నివాస ప్రాంతాల్లో ఈ ధర కొంత తక్కువగా, అంటే ఎకరానికి రూ.30 కోట్ల నుండి రూ.60 కోట్ల వరకు ఉండే అవకాశం ఉంది. తెలంగాణ ప్రభుత్వం గచ్చిబౌలిలో 400 ఎకరాల భూమిని వేలం వేయాలని నిర్ణయించింది, వేలంలో ఈ ధర మార్కెట్ డిమాండ్ ఆధారం గా నిర్ణయించే అవకాశం ఉంది. ఈనెల 15 వరకు బిడ్డింగ్‌కు గడువు ఇస్తుంది. వేలం ద్వారా వచ్చిన ఆదాయంలో 0.003 శాతం టీజీఐఐసీకి వాటాగా ఇవ్వనుంది..

## మహిళలను మేము బస్సులకు ఓనర్లను చేస్తున్నాం

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**



రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావే శానికి బీఆర్ఎస్, బీజేపీ పార్టీ ఎంపీలు హాజరుకాక పోవ డంపై మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. బీజేపీకి బీఆర్ఎస్ పార్టీ బీ టీం అని మరోసారి రుజువైందన్నారు. కేసులు ఉన్నాయి కాబట్టే వారు కేంద్రంపై పోరాటం అంటే సమయానికి ఎగ్గొడతారని విమర్శించారు. బీఆర్ఎస్‌కు సొంత ప్రయోజ నాలు తప్ప రాష్ట్ర ప్రయో జనాలు పట్టవన్నారు. అందుకే అఖిలపక్ష ఎంపీల సమావేశానికి రాలేదన్నారు. అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయాలని పదే పదే కోరే బీఆర్ఎస్ ఈరోజు ఎందుకు రాలేదని ప్రశ్నించారు. కేంద్రంపైఏ విధంగా పోరాటం చేయాలో ఎందుకు చెప్పలేదని మంత్రి విరుచు కుపడ్డారు. అలాగే మాజీ మంత్రి హరీష్‌రావుపై కూడా సీతక్క ఫైర్ అయ్యారు. కేసీఆర్ ఫామ్ హౌజ్‌లో ఎకరానికి కోటి పంట ఎలా పండించారో సక్సస్ ఫార్ములా చెప్పాలన్నారు. 'ఓడిపోయిన మీ ఇంటి మహిళను మండలికి పంపి అదే మహిళా సాధికారత అన్నారు. పదేండ్లు అధి కారంలో ఉండి పావుల వడ్డీ రుణాలు కూడా ఇవ్వలేదు. మహిళలకు ఫ్రీ బస్సు పెడితే కూడా ఓర్చుకోవడం లేదు. మహిళలను మేము బస్సులకు ఓనర్లను చేస్తు న్నాం. హరీష్ రావు నీ కూతురులాగే ఆడబిడ్డలు ఎదగాలని ఆశీర్వదించండి. బీసీ ఉద్యమానికి కూడా తానే చాంపియన్ కావాలని కవిత వచ్చారు.. మేము మహి ళలకు ఇచ్చిన అన్ని హామీలు నెరవేర్చుతాం. ఏడాదిలో 54 వేల ఉద్యోగాలు ఇచ్చాం.. కానీ గ్రాడ్యు యేట్స్ బీజేపీకి ఎలా ఓటు వేశారో తెలియడం లేదు. ప్రచారంలో మేము వెనుకబడ్డం వల్లనే మేము ఓడిపోయాం' అని మంత్రి చెప్పుకొచ్చారు.

## బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు ఓట్లు తప్ప ప్రజా సమస్యలు పట్టవు

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**



బీజేపీ, బీఆర్ఎస్‌లపై కాంగ్రెస్ నేత అద్దంకి దయాకర్ మండిపడ్డారు. కాంగ్రె స్ ప్రభుత్వం ప్రజా సమస్యలపై అఖిల పక్షం పెట్టాలని బీజేపీ, బీఆర్ ఎస్‌లు అన్నాయని.. ఎంపీల మీటింగ్ కూడా అఖిలపక్షం లాంటిదే అని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం సహకారం కోసం ఎట్లా వ్యవహరించాలని సొల్యూ షన్ కోసం ఎంపీల మీటింగ్ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని.. దానికి బీజేపీ, బీఆర్ఎస్ హాజరుకాలేదన్నారు. ప్రజా సమస్యల పట్ల ప్రభుత్వం పట్ల బీజేపీకి, బీఆర్ఎస్ కు చిత్తశుద్ధి లేదని మండిపడ్డారు. ప్రధాని మోడీ డైరెక్షన్‌లో నడిచే స్థాయికి బీఆర్ఎస్ దిగజారిపోయిందన్నారు. కేసీఆర్ ప్రతిపక్ష పాత్ర వదిలేసి ఔట్ సోర్సింగ్‌లో అల్లునికి, కొడుకుకి ఇచ్చారన్నారు. రెండు పార్టీల డ్రామాలు రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. సమావేశాన్ని ఎందుకు బైకాట్ చేశారో తెలంగాణ ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల కు ఓట్లు తప్ప ప్రజా సమస్యలు పట్టవని విరుచుకుపడ్డారు. బీజేపీ వేసే డ్రామా ను బీఆర్ఎస్ కూడా వేస్తోందన్నారు. తెలంగాణ పథకాలు దేశవ్యాప్తంగా చర్చకు రావడంతో బీఆర్ఎస్, బీజేపీకి మింగుడు పడటం లేదన్నారు. 'ఒకడు కాంగ్రెస్ ప్రభుత్వమే ఉండదని అంటడు. ఇంకొకడు ఎమ్మెల్యేలు ఉండరని అంటడు. రెండు పార్టీల నాయకులు జలసితో రాజకీయ కుట్రలు చేస్తున్నారు' అంటూ మండిపడ్డారు. గత ప్రభుత్వంలో రావాల్సిన బిల్లుల కోసం కాంట్రా క్టర్లతో ధర్నాలు చేయిస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం దగ్గరకు పాజిటివ్‌గా పోవాలని సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న ప్రయత్నాన్ని నీరు గార్చే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో అధికార పక్షం, ప్రతిపక్షాలు కలిసి పని చేయాల్సిన అవసరం ఉందని అద్దం దయాకర్ పేర్కొన్నారు.



## ఆ రైల్వే లైన్ మంజూరు


-మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు :**

పాండురంగాపురం - మల్కాన్ గిరి రైల్వే లైన్ మంజూరు చేసినందుకు కేంద్ర రైల్వే మంత్రి అశ్విన్ వైష్ణవ్‌కు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు. పాం డురంగాపురం - మల్కాన్‌గిరి రైల్వే లైన్‌ను సారపాక (భద్రాచలం)వరకు వెంట నే పూర్తి చేయాలని కేంద్ర మంత్రిని లేఖ ద్వారా మంత్రి తుమ్మల కోరారు. సత్తుపల్లి నుంచి కొవ్వూరు,పెనుబల్లి నుంచి కొండ పల్లి వరకు కొత్త రైల్వేలైన్లు మంజూరు చేయాలని లేఖలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విన్నవించారు.

## కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నిలడతారు

**అహ్మదాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**



కాంగ్రెస్ పార్టీ ప్రజలను ఓట్లు అడిగే ముందు తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని ఆ పార్టీ సీనియర్ నేత, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. గుజరాత్‌లోని అహ్మదాబాద్ లో శనివారం నిర్వహించిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, దాదాపు 30 ఏళ్లుగా మనం గుజరాత్‌లో అధికారానికి దూరంగా ఉండిపోయామని అన్నారు.'నేను ఇక్కడికి ఎప్పుడు వచ్చినా 2007, 2012, 2017, 2022, 2027..అంటూ ఎన్నికలపైనే చర్చలు జరుగుతున్నాయి. అసలు ప్రశ్న ఎన్నికలు కాదు. మనం మన బాధ్యతలను నిర్వర్తించనంత వరకూ గుజరాత్ ప్రజలు మనను గెలిపించరు. బాధ్యతలు సక్రమంగా నిర్వహించ నంత వరకూ మాకు అధికారం ఇమ్మని ప్రజలను అడగలేం. ఆ పని మనం చేయగలిగితే గుజరాత్ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నిలడతారని నేను కచ్చితంగా చెప్పగలను" అని రాహుల్ అన్నారు.దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో గుజరాత్ కీలక పాత్ర వహించిన విషయాన్ని రాహుల్ గుర్తు చేశారు. "బ్రిటిష్ వారిని కాంగ్రెస్ పార్టీ ఎదుర్కోవాల్సి వచ్చినప్పుడు నాయకత్వం కోసం ఎదురుచూశాం. ఓవైపు బ్రిటిష్ వారు, వారిని ఎదుర్కొనేందుకు దేశం తరఫున కాంగ్రెస్ పార్టీ నిలిచింది. నాయకుడు లేడు. అప్పుడు నాయకుడు ఎక్కడి నుంచి వచ్చాడు? దక్షిణాఫ్రికా నుంచి వచ్చాడు. ఆయనే మహాత్మాగాంధీ. గాంధీని మనకు ఎవరు ఇచ్చారు? దక్షిణాఫ్రికా కాదు, గుజరాత్. కాంగ్రెస్ పార్టీకి ఒరిజనల్ నాయకత్వాన్ని గుజరాత్ ఇచ్చింది. ఆ నాయకత్వమే మనకు, దేశా నికి, గుజరాత్‌కు దిశానిర్దేశం చేసింది. గాంధీ లేకుండా కాంగ్రెస్ పార్టీ దేశానికి స్వాతంత్ర్యం తేగలిగి ఉండేది కాదు" అని రాహుల్ అన్నారు. కాంగ్రెస్‌కు ఉన్న ఐదుగురు పెద్ద నేతల్లో ఇద్దరు నేతలను గుజరాత్ ఇచ్చిందని చెప్పారు.గుజరాత్‌కు సరైన మార్గం చూపగలి గినప్పుడే కాంగ్రెస్ పార్టీ తిరిగి ప్రజల అభిమానం చూరగొం టుందని రాహుల్ అన్నారు. గత 30 ఏళ్లుగా గుజరాత్ ప్రజల అంచనాలకు అనుగుణంగా పార్టీ కానీ, పీసీసీ అధ్యక్షుడు కానీ, ఇన్‌చార్జులు కానీ. చివరకు తాను కానీ బాధ్యతలు నిర్వహించలే కపోయినట్టు చెప్పారు. గుజరాత్ ఆర్థిక పరిస్థితిని వివరిస్తూ, చిన్న వర్తకులు, చిన్న-మధ్యతరహా.. ■ మిగతా 4లో..

## రెండు గంటల్లో ఆరు సార్లు కరెంట్ కట్..

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**



రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో నిత్యం ఏదో ఒక చోట కరెంట్ కోతలు ఉంటూనే ఉన్నాయి. అదేదో నిమిషాల పాటు కాదు.. గంటల తరబడి విద్యుత్ సరఫరా నిలిచి పోతోంది. ఈ కారణంగా అటు అన్నదాతలు, ఇటు పరిశ్రమ ల వారితో పాటు సామాన్య ప్రజ లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు.కరెంట్ కోతలపై బీఆర్ఎస్ సీనియర్ లీడర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కూడా తీవ్రంగా స్పందించారు. ఈ రోజు హైదరాబాద్‌లో నేనుండే బండ్లగూడ ఏరియాలో రెండు గంటల్లో ఆరు (6) సార్లు కరెంటు పోయింది!! రేవంత్ గారు.. మీరు కోతలు-ఎగవేతల సీఎం కాకపోతే మరేంది? అని ప్రశ్నించారు. మీ పాలనంతా అంధకారమే అని సీఎం రేవంత్ రెడ్డిని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ విమ ర్శించారు.ఇక కేసీఆర్ పాలనలో 24 గంటల నిరంతర కరెంటుతో పదేండ్ల పాటు గుండెలపై చెయ్యేసుకొని కంటి నిండా నిద్రపోయిన రైతన్నకు.. కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నది రేవంత్ సర్కార్. కాంగ్రెస్ వచ్చిన ఏడాదిలోనే వ్యవస్థలన్నీ అస్తవ్యస్తం కావడంతో ఓవైపు భూగర్భ జలాలు అడుగంటి, మరోవైపు కరెంటు కోతలతో పంటలకు నీళ్లందక పచ్చని పొలాలు ఎండిపోయి దిక్కుతోచని స్థితిలో తెలంగాణ రైతాంగం ఉండిపోయింది. కడుపుమండి అన్నదాతలు రోడ్డెక్కుతున్నారు.

# ఆధునిక మహిళలు ముందు తరాలకు ఆదర్శంగా ఉండాలి





**ఖమ్మం బ్యూరో,తెలంగాణ ముచ్చట్లు:**
తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ మహిళా విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించటం జరిగింది ఈ కార్యక్రమానికి జి ఉషశ్రీ అధ్యక్షులు పి .సుధారాణి కార్యదర్శి సభను నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏలూరి శ్రీనివాసరావు టీజీవో రాష్ట్ర అధ్యక్షులు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలు నేడు అన్ని రంగాలలో రాణిస్తున్నారని సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు ఉద్యోగ సంఘాలలో కూడా మహిళలు పాల్గొంటున్నారని గెజిటెడ్ విభాగంలో మహిళ విభాగం ఇంత పెద్ద కార్యక్రమాన్ని నిర్వహించి విజయవంతం చేసినందుకు మహిళా విభాగ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా అనేక క్రీడ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళా పాల్గొని ఉత్సాహంగా ఆటలు ఆడినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ పి.శ్రీజ అడిషనల్ కలెక్టర్ ఖమ్మం జిల్లా పాల్గొన్నారు. మహిళా మణులలో ఉత్తేజం నింపారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డాక్టర్ పి.శ్రీజ మాట్లాడుతూ మహిళా గెజిటెడ్ అధికారులను ప్రత్యేకంగా అభినందించారు ఖమ్మం జిల్లా పరిపాలన నిర్వహణలో మహిళల భాగస్వామ్యం ఎక్కువగా ఉందని రాష్ట్రంలోని అతిపెద్ద జిల్లాలోని రెండవ జిల్లాగా ఖమ్మం జిల్లా మహిళలు పరిపాలనలో తమదైన పాత్రతో ముందుకు పోతున్నారని అభినందించారు. వారు నిరంతరం కుటుంబ బాధ్యతలు నిర్వహిస్తూ కూడా ఉద్యోగ బాధ్యతలలో కూడా ముందున్నారని రాబోయే తరాలకు మహిళా అధికారులు మార్గదర్శకులుగా ఉండి వారిని ముందుకు నడిపించాలని రాబోయే తరానికి నేటి మహిళలు ఆదర్శంగా ఉండాలని అన్ని రంగాలలో కూడా ముందుకు వెళ్తున్నారని మహిళలు వెనకడుగు వేయవద్దని తమ పని చేస్తున్న కార్యాలయాలలో

కూడా ఎదుటి వారికి ఆదర్శంగా ఉండాలని సూచించారు. నేటి మహిళ యువత చాలా చిన్న వయ సులోనే ఉద్యోగాలు సాధిస్తున్నారని వారిని అభినందించారు. ఇంత మంచి కార్యక్ర మాన్ని నిర్వహించని మహిళా గెజిటెడ్ అధికారులకు కలెక్టర్ అభినందించారు. 22 విభాగాలలో నిర్వహించిన క్రీడలు సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులను విజేతలకు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్య క్షులు కస్తాల సత్యనారాయణ కార్యదర్శి మోదుగు వేలాద్రి ట్రెజరర్ శేషు ప్రసాద్ హౌస్ బిల్డింగ్ సొసైటీ జిల్లా కార్యదర్శి డాక్టర్ పి విజయ్ కుమార్ జిల్లా ట్రెజరర్ రమేష్ జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ వాసిరెడ్డి శ్రీనివాస్ మహిళా కార్యదర్శి పి.సుధారాణి జిల్లా కార్యవర్గ సభ్యులు డాక్టర్ బాబు రత్నాకర్, జి రమేష్, వెటర్నరీ వెటర్నరీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మన్యం రమేష్ బాబు జిల్లా బాధ్యులు డాక్టర్ హరీష్, శ్రీనివాస రావు, కిషోర్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు వెంకట పుల్లయ్య, కార్యదర్శి మహేష్, ప్రసాద్ అధ్యక్షులు సునీల్ రెడ్డి, కార్యదర్శి పుల్లయ్య, యూటీఎఫ్ రంజాన్, దేవరకొండ సైదులు, ఎస్టిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాస్, కొణిదెన శ్రీనివాస్ కార్యదర్శి ,పిఆర్టియు అధ్యక్షులు వై. వెంకటేశ్వర్లు, కనపర్తి వెంకటేశ్వర్లు, సతీష్ రెడ్డి వీరస్వామి, జహీరుద్దీన్, డాక్టర్ సైదులు, డాక్టర్ రాజశేఖర్ గౌడ్, మహమ్మద్ గౌస్, మోహన్, కృష్ణార్జున రావు, బాలాజీ,జిల్లా కార్యవర్గ సభ్యులు కృష్ణశ్రీ, అరుణకుమారి, వై మంజుల, నాగేంద్ర కుమారి, శారద, డాక్టర్ సుజాత, హిమ సమీరా, ప్రమీల, వాసవి రాణి, రాజ్యలక్ష్మి, శైలజ, లావణ్య, లలిత, అరుణ, రమాదేవి, విజయ్ కుమారి, షాహినా బేగం, నాగమణి, తదితరులు పాల్గొన్నారు. నాలుగో తరగతి ఉద్యోగ సంఘ అధ్యక్షులు కాంపాటి వెంకటరమణ డ్రైవర్ సంఘం జిల్లా అధ్యక్షులు కే వెంకటేశ్వర్లు నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం మాజీ అధ్యక్షులు కోడి లింగయ్య టీఎన్జీవో నాయకులు తాళ్లూరి శ్రీకాంత్ వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో డిపిఆర్ఓ ఆధ్వర్యంలో కళాబృందం వారిచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.



# షార్ట్ సర్క్యూట్‌తో పూరి గుడిసె దగ్ధం

**వనపర్తి,తెలంగాణ ముచ్చట్లు:**
వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం అల్వాల్ గ్రామంలో శనివారం సాయంత్రం విద్యుత్ షాక్ సర్క్యూట్తో పూరి గుడిసె కాలిపోయిన ఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకెళ్తే గ్రామానికి చెందిన అంజలమ్మ ఆమె కుమారుడు హరికృష్ణ మేకలు కాస్తూ జీవనం కొనసాగిస్తున్నారు.శనివారం కావడంతో హరికృష్ణ పెబ్బేరు సంతకి వెళ్లి జీవనానికై అదనంగా 20 మేకలకు బయాన...కట్టి ఇంటికి తీసుకురావటానికి వెళ్ళాడు.ఇది ఇలా ఉండగా మధ్యాహ్నం 3గంటలకు గుడిసె నుండి మంటలు చెలరేగడంతో స్థానిక ప్రజలు అప్రమత్తమై నీలు పోసి మంటలు చల్లర్చారు.పెబ్బేరు సంత నుండి తిరిగి వచ్చిన హరికృష్ణ దగ్గం అయిన గుడిసెను చూసి లబోదిబోమంటూ..అదనపు మేకల కొరకై అప్పుగా తెచ్చి దాచి పెట్టిన 2లక్షల డబ్బు కలిపోందని కృంగి పోయాడు.ఉన్న ఒక్క గుడిసెతో పాటు 2లక్షల ఆస్తి నష్టం జరగటం తో స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# నీ కష్టంలో మేముంటాం



**-టీయూడబ్ల్యూజే టీజేఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి**
**-జర్నలిస్ట్ తిరుపతిరావుకు టీజేఎఫ్ భరోసా**

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్న టీయూడబ్ల్యూజే కుటుంబ సభ్యుడు పేరబోయిన తిరుపతిరావును జిల్లా యూనియన్ ప్రతినిధులు శనివారం పరామర్శించారు. తిరుపతిరావు బాధపడకునీ కష్టంలో మేముంటామని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి, జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, ప్రశాంత్ రెడ్డి, టీఎస్ చక్రవర్తి, యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యులు వెన్నెబోయిన సాంబశివరావుతో పాటు జిల్లా యూనియన్ నాయకులు అడపాల నాగేందర్, ఉదయ్, మందుల ఉపేందర్ భరోసా ఇచ్చారు. తిరుపతిరావు ఆరోగ్య పరిస్థితిపై డాక్టర్‌తో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఆపరేషన్ విధానము, అయ్యే ఖర్చు ఇతర అంశాలపై వాకబ్ చేశారు. రెండు కిడ్నీలలోనూ రాళ్లు ఉన్నాయని ఆపరేషన్ తప్పనిసరి అని వైద్యుల బృందం తెలియజేసింది. చికిత్స ఖర్చుతో కూడుకున్నది కావడంతో తిరుపతిరావు కష్టాలను పంచుకునేందుకు జర్నలిస్టుల బృందం ముందుకొచ్చింది. తిరుపతిరావు పూర్తిగా కోలుకునేంతవరకు అండగా ఉంటామని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. తిరుపతిరావు ఆరోగ్య పరిస్థితిపై రాష్ట్ర యూనియన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు అల్లం నారాయణ సార్ దృష్టికి తీసుకెళ్లగా వైద్య ఖర్చులు భరిస్తామని పూర్తిగా కోలుకునే వరకు అండగా ఉండాలని, అవసరమైతే రాష్ట్ర యూనియన్ కూడా తిరుపతిరావుకి అండగా ఉంటుందని ఆభయమించారు. తక్షణ సహాయంగా తిరుపతిరావు 20వేల రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు గుద్దేటి రమేష్ బాబు, కొరకొప్పుల రాంబాబు, బిక్కి గోపి, శ్రీదర్ శర్మ, ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్ష కార్యదర్శులు యలమందల జగదీష్, కరీషా అశోక్, ముత్యాల కోటేశ్వరరావు, మూల జీవన్ రెడ్డి, పానకాలరావు, ఇస్సంపల్లి వెంకటేశ్వర్లు, నరేష్, నల్లమోతు శ్రీనివాస్, తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు.

# మదన్ లాల్ సోదరుడు జవహర్ లాల్ మృతిపట్ల మాజీ ఎంపీ నామ సంతాపం

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
వైరా మాజీ ఎమ్మెల్యే బాణోత్ మదన్ లాల్ సోదరుడు, మేడ్చెల్ జిల్లా పోలీస్ శిక్షణ కేంద్రం వైస్ ప్రిన్సిపాల్, డీఎస్పీ బాణోత్ జవహర్ లాల్ శుక్రవారం రోడ్డు ప్రమాదంలో మృతి కి బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు సంతాపం తెలిపారు. జవహర్ లాల్ కుటుంబానికి నామ తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఆయన ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థించారు. జవహర్ లాల్ పోలీస్ శాఖలో నిబద్ధతతో విధులు నిర్వహిస్తూ ఆకస్మికంగా మృతి చెందటం బాధాకరమని, ఆయన సేవలు చిరస్మర ణీయమని నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు.



# తెలుగు మహిళా ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం

**ఖమ్మం బ్యూరో,తెలంగాణ ముచ్చట్లు:**
శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ఖమ్మం నగరంలోని దానవాయిగూడెంలో తెలుగు మహిళా నాయకురాల ఆధ్వర్యంలో కాలనీలో మహిళలను పెద్ద ఎత్తున సమావేశపరిచి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి వారి సమక్షంలో కేక్ కట్ చేయడం జరిగింది అనంతరం వివిధ రంగాలలో కృషి చేసిన 12 మంది మహిళలని శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగు మహిళ నాయకురాలు రంగిశెట్టి మంగమ్మ తాడిశెట్టి స్వాతి. సిహెచ్ అరుణ,నాగలక్ష్మి, కిలారు ఉమాదేవి .హారిక లత, రత్నం .అంబిక. రామ తార మహిళలు పాల్గొన్నారు.

# మహిళా పోలీసులను సత్కరించిన ఇన్‌స్పెక్టర్




**హసన్‌పర్తి, తెలంగాణ ముచ్చట్లు,**
అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కేయూ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న 11 మంది మహిళ ఉద్యోగులను శనివారం సాయంత్రం శాలువాలు, చీరలతో కేయూ ఇన్స్పెక్టర్ ఎస్.రవి కుమార్ సిబ్బందితో కలసి సత్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్సైలు రవీందర్,శ్రీకాంత్, మాధవ్, సిబ్బంది మల్లారెడ్డి,సంపత్,పాషా తదితరులు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ వేడుకలో పాల్గొన్న దయాకర్ రెడ్డి

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు :**
రంజాన్ మాసం సందర్భంగా 60వ డివిజన్ రామన్నపేటలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఇబ్రహీం ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ వేడుకకు తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి హాజరయ్యారు. ముస్లిం సోదరులకు ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలిపి అక్కడ ఏర్పాటు చేసిన విందు కార్యక్రమాన్ని ప్రారంభించారు.

# రాజీ మార్గమే రాజ మార్గం..

**-రాజీ పడడానికి అవకాశం ఉన్న అన్ని కేసులలో రాజీ పడవచ్చు...**
**-జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ రాజగోపాల్**
**-జిల్లా కోర్టు లో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి**






**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
రాజీ మార్గమే రాజా మార్గమని, రాజీ పడదగ్గ కేసులలో రాజీపడి సత్వర న్యాయం పొందాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి. రాజగోపాల్ అన్నారు. శనివారం చేపట్టిన జాతీయ లోక్ అదాలత్ పురస్కరించుకుని సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ, లోక్ అదాలత్ లను కక్షిదారులు సద్వినియోగం చేసుకోని త్వరితగతిన కేసులను పరిష్కరించుకోవాలని అన్నారు. రాజీ మార్గంలో కక్షిదారులు లోక్ అదాలత్‌లను సద్వినియోగం చేసుకొని తమ కేసులను శాంతియుతంగా పరిష్కరించుకోవాలన్నారు. కేసులను రాజీతో ముగించేందుకు ఇలాంటి లోక్ అదాలత్‌లు ఉపయోగ పడతాయన్నారు. ఎలాంటి ఫీజు లేకుండా న్యాయ సేవా సంస్థ సహకారంతో కేసులను పూర్తి చేసుకోవచ్చని ఆయన తెలిపారు. కేసులు రాజీ చేసుకోవడం ద్వారా అప్పీలు చేసుకోవడం ఉండదని, కోర్టు చుట్టూ తిరిగితే సమయం, డబ్బు వృధా అవుతుందని, కేసుల పరిష్కారంతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని, లోక్ అదాలత్ ద్వారా కేసులను త్వరితగతిన పరిష్కరించుకోవాలని ప్రధాన న్యాయమూర్తి అన్నారు. గత లోక్ అదాలత్ ద్వారా జిల్లాలో 10 వేల 500 కేసులు పరిష్కరించినట్లు, హైకోర్టు ఆదేశాల మేరకు ఈ లోక్ అదాలత్‌లో 12 వేల కేసులు పరిష్కారానికి లక్ష్యంగా నిర్దేశించినట్లు, భాగస్వాములందరూ లక్ష్య సాధనకు శక్తివంచన లేకుండా కృషి చేయాలన్నారు. లోక్ అదాలత్ పురస్కరించుకుని జిల్లాలోని కోర్టుల్లో 9 లోక్ అదాలత్ ప్రత్యేక బెంచ్‌లు ఏర్పాటు చేస్తామన్నారు. క్రిమినల్ కాంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంక్ రికవరీ, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ కేసులు, రోడ్డు ప్రమాదం, డ్రంక్ అండ్ డ్రైవ్, పెట్టి కేసులు, ఇతర రాజీ పడ్డ దగిన కేసుల్లో కక్షిదారులు రాజీ పడాలని ప్రధాన న్యాయమూర్తి తెలిపారు.లోక్ అదాలత్ ద్వారా రాజీ మార్గంలో కేసుల పరిష్కారంతో కక్షిదారుల మధ్య సుహృద్భావ వాతావరణంతో పాటు, గ్రామాల్లో ప్రశాంతత నెలకొంటుందని ప్రధాన న్యాయమూర్తి తెలిపారు. లోక్ అదాలత్‌లో ఒకరు గెలవడం, ఒకరు ఓడడం ఉండదని, ఇద్దరు విజేత లేనని ప్రధాన న్యాయమూర్తి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా లోక్ అదాలత్ కేసులకు సంబంధించి ప్రమాదంలో భర్త మరణించిన వసంత కు 14 లక్షల సెటిల్ మెంట్‌కు సంబంధించి, ఉషారాణి-శివ ల ఫ్యామిలీ కేసుకు సంబంధించి ప్రధాన న్యాయమూర్తి ఉత్తర్వులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మొదటి అదనపు జిల్లా సెషన్స్ న్యాయమూర్తి కె. ఉమాదేవి, న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి చంద్రశేఖర రావు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు నెరేళ్ల శ్రీనివాసరావు, న్యాయమూర్తులు, న్యాయవాదులు, తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం,క్రిస్టియన్ మందిరాలకు శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే

**సత్తుపల్లి, తెలంగాణ ముచ్చట్లు:**
సత్తుపల్లి మండల పరిధిలోని కొత్త కొమ్మేపల్లి ఆర్ అండ్ ఆర్ సెంటర్ కాలనీ నందు సింగరేణి సౌజన్యంతో మసీదు మరియు ప్రార్ధన మందిరంకు శంకుస్థాపన చేసిన సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా విజయ్ కుమార్. మట్టా దంపతులకు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,సింగరేణి అధికారులు, సింగరేణి యూనియన్‌నాయుకులు,కాలనీ వాసులు పాల్గొన్నారు.



తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU

# సమాజ నిర్మాణంలో మహిళలది ప్రధాన పాత్ర



**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**
సమాజ నిర్మాణంలో మహిళలలు ప్రధాన పాత్ర పోషిస్తున్నారని మాజీమంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు.మహిళలు శ్రమజీవులు వారిని గౌరవించడం మన బాధ్యత అని అవకాశాలు వస్తే మహిళలు అద్భుతాలు సృష్టిస్తారని నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు.చదువు ఒక్కటే ప్రామాణికం కాదు చేసే ప్రతి పనిని దైవంగా భావించడం నిజమైన చదువు అని అన్నారు. శనివారం మహిళా దినోత్సవం సందర్భంగా మాజీమంత్రి నిరంజన్ రెడ్డి ,వాసంతి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యములో జిల్లా పార్టీ కార్యాలయంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఎద్దుల కరుణశ్రీ అధ్యక్షతన మహిళలతో కలసి మహిళా దినోత్సవ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. నిరంజన్ రెడ్డి మహిళా వయోవృద్దులను ఘనంగా సన్మానించి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం బిఆర్ఎస్ మాజీ మహిళా ప్రజా ప్రతినిధులను వాసంతి సన్మానించారు. మహిళతో కలసి వాసంతి కేక్ కట్ చేసి అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.నిరంజన్ రెడ్డి వృద్ధులకు స్వయంగా వడ్డించి బోజనాలు ఏర్పాటు చేసారు. నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ.సమాజములో అన్ని రంగాలలో మహిళలను ప్రోత్సహించాలి అని ప్రభుత్వాలు కూడా ఆ దిశగా చర్యలు చేపట్టాలని అన్నారు.మహిళను ప్రోత్సహించాల్సిన బాధ్యత పురుషులపై ఉన్నదని అన్నారు.మాజీ ముఖ్య మంత్రి కె.సి.ఆర్ మహిళలకు ప్రాధాన్యత కలిపించి వారు స్వయంగా ఎదిగేందుకు కృషి చేశారని అన్నారు. వాసంతి మాట్లాడుతూ..కెసిఆర్ మహిళలకు కళ్యాణ లక్ష్మి, వడ్డీలేని రుణాలు,కెసిఆర్ కిట్టు,ప్రసూతి దావఖానలు ఏర్పాటు చేసి మహిళా అభ్యున్నతికి తోడ్పద్దారని అన్నారు.నా ఎదుగుదలలో నా భర్త నిరంజన్ రెడ్డి ప్రోత్సాహం ఎంతో ఉందని అన్నారు.

మహిళల నాయకులు డాక్టర్.నిర్మల, మహిళా అధ్యక్షురాలు నాగమ్మ, నందిమల్ల.శారద, ప్రమీలమ్మ, సుదర్శ నమ్మ, మణెమ్మ, శివమ్మ, ఈశ్వరమ్మ, గోవిందమ్మ,షేమిం మాట్లాడుతూ నిరంజన్ రెడ్డి ఓడిపోవడం దురదృష్టకరం అని అభివృద్ధి ఆగిపోయిందని వాపోయారు.రైతు బంధు, రైతు రుణ మాఫీ,ఫించన్లు ఆగిపోయి నానా వస్థలు పడుతున్నారని అన్నారు. రాజకీయాలకు అతీతంగా మహిళల అభివృద్ధికి నిరంజన్ రెడ్డి కృషి చేశారని వారిని వచ్చే ఎన్నికలలో గెలిపించుకొని అభివృద్ధికి బాటలు వేస్తామని ప్రతిన బూనారు.ఈ కార్యక్రమములో మాజీ ప్రజాప్రతినిధులు సంధ్య తిరుపతయ్య, ఉంగ్లమ్.అలేఖ్య,భారతి ప్రేమ్ నాథ్ రెడ్డి,జిల్లా నాయకులు గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, నందిమల్ల. అశోక్, వనం. రాములు,రాళ్ళ. కృష్ణయ్య,కృష్ణానాయక్, రఘుపతిరెడ్డి,మాణిక్యం,దిలీప్ రెడ్డి, జగన్నాథం నాయుడు, గంధం. పరంజ్యోతి, చిట్యాల రాము,గులాం ఖాదర్ ఖాన్, జోహెబ్ హుస్సేన్,బి.ఆర్.ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకం




**-అన్ని రంగాల్లో మహిళలు రాణించాలి.**

**-అల్లాదుర్గ్ సిఐ రేణుక రెడ్డి**

**మెదక్ బ్యూరో తెలంగాణ ముచ్చట్లు :**
సృష్టికి మూలం ఆధారం మహిళలేనని సమాజ నిర్మాణంలో మహిళలలు ప్రధాన పాత్ర పోషిస్తున్నారని అల్లాదుర్గ్ సిఐ రేణుక రెడ్డి అన్నారు.మహిళలు శ్రమజీవులు వారిని గౌరవించడం మన బాధ్యత అని అవకాశాలు వస్తే మహిళలు అద్భుతాలు సృష్టిస్తారని సిఐ రేణుక రెడ్డి పేర్కొన్నారు. మహిళలకు చదువు ఒక్కటే ప్రామాణికం కాదు చేసే ప్రతి పనిని దైవంగా భావించడం నిజమైన చదువు అని ఆమె అన్నారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని టేక్మాల్ మండల కేంద్రంలో కస్తూర్బా గాంధీ బాలికల వసతి గృహంలో టేక్మాల్ ప్రెస్‌క్లబ్ టియుడ బ్ల్యూజే ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా హాజరైన అల్లాదుర్గ్ సిఐ రేణుక రెడ్డి విద్యార్థులతో మహిళలతో కలసి అంతర్జాతీయ మహిళా దినోత్సవ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ప్రెస్ క్లబ్ టియుడబ్ల్యూజే ఆధ్వర్యంలో కస్తూర్బా గాంధీ బాలికల వసతి గృహం ఎస్ఓ బాల మణి, డాక్టర్ హర్షిత మహిళాలను సిఐ రేణుక రెడ్డితో కలిసి సన్మానించారు. అనం తరం అంతరాజ్తీయ మహిళా దినోత్సవ సందర్భంగా మహిళలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా సిఐ రేణుక రెడ్డి మాటాల్డుతూ.. సమాజములో అన్ని రంగాలలో మహిళలను ప్రోత్సహించాల్సిన బాధ్యత పురుషులపై ఉన్నదని అన్నారు. స్త్రీలను అన్ని రంగాల్లో రాణించాలని విద్యార్థినులు ఇష్టంతో విద్యను అభ్యసిస్తే ఉన్నత శిఖరాలను చేరుకుంటారని ఆమె తెలిపారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చాలా గొప్ప పనిచేశారని భారత రాజ్యాంగంలో మహిళలకు సమాన హక్కులు కల్పించారని అన్నారు. మహిళలందరూ పురుషులతో పోటీ పడుతూ అన్ని రంగాలలో ముందుకు సాగా లని సిఐ రేణుక రెడ్డి పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు యాదయ్య, జిల్లా సంయుక్త కార్యదర్శి ,టేక్మాల్ ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు ఆనంద్ కుమార్, నవతెలంగాణ విలేకరి కంది భాగయ్య, కృష్ణ అశోక్ రాములు మహేందర్ రెడ్డి, వేంకట్ మహిళలు విద్యార్థులు పాల్గొన్నారు.

# మగువే జగమంతా..!

**- మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలు**
**- కేక్ కట్ చేసిన తుంబూరు దయాకర్ రెడ్డి, విజయ దంపతులు**
**- వివిధ రంగాల్లో రాణిస్తున్న మహిళలకు ఘన సన్మానం**

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
మహిళలు ప్రతి అంశంలోనూ స్వతంత్రంగా ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేస్తూ ముందుకు సాగాలని, ఇంటా...బయట అన్నింటా జగమంతా మగువే కీలకమని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఖమ్మంలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకురాలు కొంగర జ్యోతిర్మయి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో ఖమ్మం, పాలేరు నియోజకవర్గాలకు చెందిన వివిధ వర్గాల మహిళామణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన దయాకర్ రెడ్డి విజయ దంపతులు కేక్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో రాణిస్తూ....

సమాజ సేవకు తను వంతు పాటుపడుతున్న మహి ళలను ఓబీసీ మహిళా వైస్ చైర్మన్ హారిక నాయుడు, ఇతర మహిళలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కర్లపూడి భద్రకాళి, జ్యోతి, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ సరోజిని, కాంగ్రెస్ పార్టీ నాయకురాళ్లు దామా స్వరూప, కీసర పద్మ జారెడ్డి, శ్రీకళా రెడ్డి, తాళ్లూరి జ్యోతి, అమ్మ ఆశ్రమ నిర్వాహకురాలు మంజుల, పంచా యతీ సెక్రటరీ రాధారాణి, తిరుపతమ్మ, రమాదేవి, ఇటికాల లత, రుడావత్ రమా దేవి, మాజీ సర్పంచ్ మౌనిక, శ్రావణి, సమీరా తదితరులు పాల్గొన్నారు.




# మహిళలు రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములు కావాలి

**హాసన్‌పర్తి,తెలంగాణ ముచ్చట్లు.**
అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వర్ధన్నపేట శాసనసభ్యులు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు హాసన్‌పర్తి బస్టాండ్ ఆవరణంలో మహిళ మండల అధ్యక్షురాలు జోరుక పూల ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళ అధ్యక్షురాలు జోరుక పూల మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదిగే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందని అన్నారు. ఇందిరమ్మ రాజ్యం, ప్రజా ప్రభుత్వం వచ్చిన వెనువెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పించిందని పేర్కొన్నారు. ప్రతి మహిళ ఆర్థికంగా ఎదగాలని, ప్రతి కుటుంబం అభివృద్ధి చెందాలని, అన్ని రంగాల్లో వారిని ముందంజలో ఉంచాలనే లక్ష్యంతో పని చేస్తున్నామని తెలిపారు. మహిళా సంఘం సభ్యురాలుగా ఉండి ఏదైనా ప్రమాదంలో మృతి చెందితే వారికి 10 లక్షల ఇన్సూరెన్స్ లోన్ బీమా అందిస్తున్నామన్నారు. మహిళలు వంటగదికే పరిమితం కాకుండా రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములను చేస్తున్నామని తెలిపారు.తమ ఐదేళ్ల పాలనలో మహిళా సంఘాలకు లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు, కానీ ఒక సంవత్సర కాలంలోనే నిర్దేశించుకున్న లక్షం రూ.20 వేల కోట్లు కాగా ఇప్పటి వరకు రూ.22 వేల కోట్ల వరకు మహిళా సంఘాలకు రుణాలు ఇచ్చామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు హనుమకొండ జిల్లా మహిళా అధ్యక్షురాలు.బంక సరళ, హాసన్‌పర్తి మండల మహిళా ఉపాధ్యక్షురాలు స్వాతి,పల్లెపు అనుష, జన్ను రవీందర్,వెంకటస్వామి,పాల్గొన్నారు.





## ఉత్సాహంగా పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు :**
శ్రీ కృష్ణ ప్రసాద్ మెమోరియల్ ఉన్నత పాఠ శాలలో శని వారం పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా స్కూల్ చైర్ పర్సన్ నిష్టాశర్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ.. విద్యార్థులు 10వ తరగతిలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలను అధిరోహిం చాలని అకాంక్షించారు. అనంతరం విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

**ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం**
శ్రీ కృష్ణ ప్రసాద్ మెమోరియల్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో రాణిస్తున్న మహిళలను స్కూల్ చైర్ పర్సన్ నిష్టా శర్మ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి హాజరై కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. మహిళలు ఉన్నత చదువులు చదివి, అన్ని రంగాల్లో రాణించాలని ఆమె అన్నారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ రాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లి దండ్రులు పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్య సంరక్షణే ప్రభుత్వ లక్ష్యం





**-నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించాలి**
**-సరిపడా మందుల నిల్వలు అందుబాటులో ఉండాలి.**
**-జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**మెదక్ బ్యూరో తెలంగాణ ముచ్చట్లు:**
ప్రజల ఆరోగ్య సంరక్షణే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. శనివారం కొల్చారం మండలం రంగంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలోని ఓపీ వార్డు, ఐపీ వార్డు, ఏఎన్సీ క్లినిక్ ను, సందర్శించి, ఆరోగ్య కేంద్రంలో రోగులకు అందిస్తున్న వైద్య సదుపాయాలు, రోగుల వివరాల గురించి, వైద్యులు, నర్సులు, సిబ్బంది హాజరును అడిగి తెలుసుకున్నారు. అలాగే రోగులతో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడి వారి ఆరోగ్యం గురించి ఆరా తీశారు. ఆరోగ్య కేంద్రంలో ఎప్పుడు చేరారు.? ఏం అయ్యింది.? ఆరోగ్య పరిస్థితి ఇప్పుడు ఎలా ఉంది? కేంద్రంలో అందించే భోజనం ఎలా ఉంది? మందులు సమయానుగుణంగా వేస్తున్నారా? టెస్టులకు వచ్చి ఎంతసేపు అవుతుంది? అని అడుగగా.. ఆరోగ్యం చాలా విలువైందని, ఎంతో జాగ్రత్తగా కాపాడుకోవాలని రోగులకు జిల్లా కలెక్టర్ సూచించారు. తదుపరి ఆరోగ్య కేంద్రం పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతిరోజూ ఫాగింగ్ చేయించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అదే విధంగా వైద్యులు, నర్సులు, సిబ్బంది అటెండెన్స్ రిజిస్టర్ లను, ఓపీ, ఐపీ రిజిస్టర్లను, మందుల నిల్వల రిజిస్టర్ లను పరిశీలించి, రక్త నమూనాలను అధిక సంఖ్యలో సేకరించి, వాటి రిపోర్ట్ లను సకాలంలో అందించాలని, ఓపీ సేవలను మరింతగా పెంచేందుకు కృషి చేయాలన్నారు. యాంటీబయోటిక్స్, పాము కాటు మందులు, తదితర ఔషధ నిల్వలను సరిపడా అందుబాటులో ఉంచాలని అన్నారు. రోగులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మెరుగైన వైద్యం అందించాలని వైద్యులు, నర్సులకు జిల్లా కలెక్టర్ సూచించారు.ఈకార్యక్రమంలో సంబంధిత అధికారులు, వైద్యులు, నర్సులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సమాజ నిర్మాణంలో స్త్రీలదే కీలక పాత్ర






**-యస్‌బిఐటిలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు**
**- గుండాల కవిత**

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

స్త్రీ అనేక పాత్రలలో తన వంతుగ సమాజ నిర్మాణంలో కీలక పాత్రను పోషిస్తునట్లు యస్ బిఐటి కళాశాల వైస్ చైర్మన్ గుండాల కవిత తెలిపారు. కుటుంబ వ్యవస్థను బలపరచడం తో ఆర్థికంగా, సామాజికంగా స్థిరమైన దేశాన్ని నిర్మించగలుగుతన్నారని వారు అభిప్రాయపడ్డారు. శనివారం స్థానిక కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడకులలో ముఖ్య అతిధిగా పాల్గొన్న కవిత జ్యోతి ప్రజ్వలన అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ శతాబ్దాలుగా అనుభవించిన అణిచివేతను, అసమానతలను గుర్తు చేస్తూ నేడు ఆకాశంలో సగం–అవకాశాలలో సగం అని ఉద్యమించే స్థాయికి ఎదగడానికి పోరాడిన స్త్రీ మూర్తులను వారు కొనియాడారు. మహిళలు తమపై నమ్మకం కలిగి ఉండాలని, తద్వారా స్వయం శక్తిగా ఎదిగే అవకాశం ఉందని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా. జి. ధాత్రి తెలిపారు. కేవలం 15000 మంది మహిళలతో ఆరంభమైన మహిళా ఉద్యమం నేడు ప్రపంచ వ్యాప్తంగా మహిళా దినోత్సవం జరుపుకునే స్థాయికి తీసుకురాగలిగిందని, ఇది స్త్రీ శక్తికి నిదర్శనం అని వారు అభిప్రాయపడ్డారు. అధిక పని గంటలు, తక్కువ వేతనం, ఓటు హక్కు లేకపోవడం వంటి సామాజిక రుగ్మతులను ఇలా పోరాడి సాధించినవేనని వారు గుర్తు చేసారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ మాట్లాడుతూ స్త్రీలను పూజించక పోయినా, గౌరవించటం నేర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. ప్రిన్సిపల్ డా. జి. రాజ్కుమార్ మాట్లాడుతూ మహిళలు బయటి ప్రపంచాన్ని అర్ధంచేసుకుని తన పాత్రను దిద్దుకోవాలని తద్వారా దేశాభివృద్ధిలో తన కంటూ స్థానాన్ని నిర్మించుకోవాలని సూచించారు. తదనంతరం నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థినుల నృత్య ప్రదర్శన, సాంప్రదాయ వేషధారణ మరియు వ్యాసరచన పోటీలలోని విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాస రావు, డా. ఎవివి శివ ప్రసాద్. డా. జె. రవీంద్రబాబు, డా. యన్. శ్రీనివాసరావు, మహిళా అధ్యాపకులు నాగమణి. సవిత, యస్, సరిత, పి. గ్లోరివిక్టోరి యాపి హిమ బింధు, మీనా, సాహిస్తా మీర్జా. విద్యార్థినిలు పాల్గొన్నారు



**మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన**
## హొసన్నా మహిళా సంఘం

**ధర్మసాగర్,తెలంగాణ ముచ్చట్లు:**

ధర్మసాగర్ మండలంలోని తాటికాయల గ్రామంలో హొసన్నా మహిళా సంఘం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఉత్సాహంగా జరిపింది. మహిళల హక్కులు, సమానత్వం, సామాజిక స్థాయిని పెంపొందించే లక్ష్యంతో ప్రతి ఏడాది నిర్వహించే ఈ దినోత్సవాన్ని సంఘ సభ్యులు ప్రత్యేకంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యులు కేకు కట్ చేసి ఆనందాన్ని పంచుకున్నారు. మహిళల ప్రాధాన్యతను గుర్తు చేస్తూ, సమాజంలో వారికి మరింత గుర్తింపు రావాల్సిన అవసరంపై చర్చించారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగేందుకు తమవంతు కృషి చేస్తా మని సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బొల్లెపాక శ్రీలేఖ, బొల్లెపాక అనిత, ఎర్ర లుధియా, పట్ల సువార్త, నల్ల దీప, పట్ల కవిత,బొల్లెపాక అనూష తదితరులు పాల్గొన్నారు. మహిళా శక్తిని ప్రోత్సహించడానికి ఇలాంటి కార్యక్ర మాలు మరింత ఉపయోగకరమని వారు అభిప్రాయపడ్డారు.

**అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని మహిళలతో కలిసి**
## జరుపుకున్న సత్తుపల్లి ఎమ్మెల్యే



**సత్తుపల్లి,తెలంగాణ ముచ్చట్లు:**

వేంసూరు మండల పరిధిలోని దిద్దుపూడి గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ మట్టా విజయ్ కుమార్ మహిళలతో కలిసి కేక్ కట్ చేసి, వారితో ఆనందం పంచుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "స్వయం సమృద్ధి సాధించిన సమాజమే నిజమైన అభివృద్ధి చెందుతుందని, మహిళలు అన్ని రంగాల్లో పురోగతి సాధించాలని, వారి సాధికారత దిశగా సమాజం పునరంకితం కావాలని" ఆకాంక్షించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళామణులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న వారు సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, వేంసూరు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాసర చంద్రశేఖర్ రెడ్డి, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పుచ్చకాయల సోమిరెడ్డి, ఎంపీడీఓ, వేంసూరు మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, మహిళలు, పార్టీ కార్యకర్తలు.

## మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలి







**-మహిళలను సన్మానించిన డిసిసిబి డైరెక్టర్**
**మేకల మల్లిబాబు యాదవ్ - అన్నపూర్ణ దంపతులు**

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కామేపల్లి మండలం పందితాపురంలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ అంగన్వాడీ మహిళలకు, ఆశా వర్కర్లకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ స్త్రీ దేవునికి ప్రతి రూపంగా కనిపించని దేవత కంటే కనపడే అమ్మ గొప్పదని, ఒక స్త్రీ ఒక భార్య లాగా ఒక తల్లి లాగా ఒక చెల్లి లాగా తన ఇంటికి సమాజానికి వెలుగులను పంచుతున్న స్త్రీమూర్తులను గౌరవించుకోవడం మన సాంప్రదాయమని, స్త్రీని అవమానించడం వలన మహాభారత యుద్ధం, జరిగిందని, రావణాసురుని వద జరిగిందని, అలాంటి స్త్రీమూర్తులని గౌరవించుకోవడం చాలా గొప్ప అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. సహజంగా స్త్రీకి సహనం, మానవత్వం, ఓర్పు పురుషుడి కంటే చాలా ఎక్కువని, ఆనాడు మొదట దేవతామూర్తులకే భగవంతుడు ప్రాధాన్యమిచ్చాడని, అందుకే ముందు మనమంతా లక్ష్మీనారాయణ, పార్వతి పరమేశ్వరులు, రాధాకృష్ణులు అనిపించుకుంటాము. ఈనాడు మహిళలు క్రీడలలో, రాజకీయాలలో సాంకేతిక రంగాలలో, ఉద్యోగ బాధ్యతలలో ఒక్కటేమిటి అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, పురుషులకు దీటుగా విజయం సాధిస్తున్నారని అభివర్ణించారు. ఇంకా మన దేశంలో స్త్రీలకు రక్షణ లేకపోవడం, చాలా దురదృష్టకరమని, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం. మహిళల అభ్యున్నతికి ఎంతో కృషి చేస్తుందని దానిలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో పాటు రాబోయే రోజులలో 33% రిజర్వేషన్ కల్పించడానికి చిత్తశుద్ధితో పనిచేస్తుంది తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిలక్ష్మి, నాగ, బసవమ్మ వెంకటమ్మ, సొందుబి, లక్ష్మి, ప్రమీల, దర్గా, రామలక్ష్మి, అరుణ, కవిత, అంజమ్మ నాగమణి, రత్న, కమల, ఆరోగ్యం, మంగతాయి అన్నపూర్ణ, ధనలక్ష్మి, నీల, మరియు గ్రామ పెద్దలు బానోతు నరసింహ నాయక్ శీలం పుల్లయ్య మేకల మల్లికార్జునరావు, బాదావత్ నాగరాజు, జక్కంపూడి వెంకటేశ్వర్లు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి



**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

ఖమ్మం నగరంలోని మానవ హక్కుల ప్రజా పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మానవ హక్కుల ప్రజా పరిరక్షణ సమితి జాతీయ చైర్మన్ డాక్టర్ చల్లమల హైమావతి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మానవ హక్కుల ప్రజా పరిరక్షణ సమితి జాతీయ చైర్మన్ డాక్టర్ చల్లమల హైమావతి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందుండాలని నేటి సమాజంలో మహిళలకు చదువు, ఉద్యోగం చాలా అవసరమని మహిళలు మగవారితో సమానంగా అన్ని పనులు చేస్తున్నారని రైళ్ళు నడపడంతో పాటు అంతరిక్షాన్ని సైతం తాకుతున్నారని అన్నారు మానవ హక్కుల ప్రజా పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు మరియు ప్రముఖ న్యాయవాది పోలిశెట్టి పద్మావతి మాట్లాడుతూ.. మహిళలకు చట్టాలపైన అవగాహన ఉండాలన్నారు. ధైర్య సాహసాలతో ఎలాంటి కఠిన పరిస్థితులనైన ఎదుర్కోవాలని అన్నారు. ఖమ్మం ఆఫీసులో పత్తిపాటి లక్ష్మి కాంతమ్మకి గతంలో ఆమె చేసిన సామజిక సేవలను గుర్తించి మానవ హక్కుల పరిరక్షణ సమితి జిల్లా సెక్రటరీగా నియమించి ఐడి కార్డు అందచేసారు. ఈ సందర్భంగా పత్తిపాటి లక్ష్మి కాంతమ్మ మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవ అంటూ సేవనే జీవితంగా మలచుకొని మహిళా సంఘాలలో పనిచేస్తున్న తనను ఆశీర్వాదించాలని కోరారు. మహిళా సమస్యల పరిష్కారంలో సింహ భాగంలో ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**మహిళాభ్యున్నతికి**
## కట్టుబడి ఉంది

మొదటిపేజీ తరువాయి

నుంచే ప్రారంభిస్తున్నట్టు ప్రకటించారు. అనేక పథకాల సొమ్మును నేరుగా బ్యాంక్ అకౌంట్ల లోకే బదిలీ చేస్తున్నామన్నారు. "ఈరోజు నారీలోకానికి అంకితమైన రోజు. మహిళల నుంచి స్ఫూర్తి పొందాల్సిన రోజు. వారి నుంచి ఎంతోకొంత నేర్చుకోవాల్సిన రోజు. నేను ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడనని గర్వంగా చెప్పుకుంటు న్నాను. కోట్లాది మంది తల్లులు, సోదరీమణులు, ఆడకూతుళ్లు నిరంతరం ఆశీస్సులు అందజేస్తున్నారు. నాకంటే సంప న్నుడు ఈ ప్రపంచంలోనే లేరు" అని మహిళల హర్షధ్వానాల మధ్య మోదీ చెప్పారు. ఐదుగురు లఖ్‌పత్ దీదీలను లఖ్‌పతి దీదీ సర్టిఫికెట్లను మోదీ ప్రదానం చేశారు. ప్రధానమంత్రి ఈ సందర్భంగా జి–సఫల్ (జీవనోపాధిని పెంచే అంత్యోదయ కుటుంబాల కోసం గుజరాత్ పథకం), జి–మిత్ర పథకాలను ప్రారంభించారు. జి–మిత్ర పథకం కింద గ్రామీణ జీవనోపాధికి అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించడానికి పని చేస్తున్న స్టార్టప్‌లకు ఆర్థక సాయం అందిస్తారు. జీ–సఫల్ పథకం కింద అం త్యోదయ కుటుంబాలకు చెందిన ఎస్‌హెచ్‌జీ మహి ళలకుఆర్థిక సాయం, వ్యవస్థాపక శిక్షణ అందిస్తారు.

**కాంగ్రెస్ పార్టీకి**
## మద్దతుగా నిలడతారు

మొదటిపేజీ తరువాయి

వ్యాపారాలు గుజరాత్‌కు వెన్నెముక అని, వారు తీవ్ర ఇక్కట్లలో ఉన్నారని, కొత్త విజన్ కోసం రైతులు ఆవేదనతో ఉన్నారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ తగిన విజన్ అందించగలదని, కానీ మొదట సంస్థను పటిష్టం చేసుకోవాల్సిన అవసరం మనకు ఉందని రాహుల్ అన్నారు.

**40 శాతం ఓటింగ్ షేర్ ఉంది**

గుజరాత్‌లో విపక్ష కాంగ్రెస్ పార్టీకి 40 శాతం ఓటింగ్ షేర్ ఉందని, గెలవడానికి కేవలం మరో 5 శాతం ఓటింగ్ షేర్ అవసరమని రాహుల్ అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ 22 శాతం ఓటింగ్ షేర్ పెంచుకుందని, ఇక్కడ (గుజరాత్)కూడా ఆ పని చేయవచ్చని, అయితే పార్టీని ప్రక్షాళన (ఫిల్టర్) చేయ కుండా అది సాధ్యం కాదని తెలిపారు. పార్టీ కార్య కర్తలు తిరిగి ప్రజలకు చేరువై వారికి భరోసాగా నిల వాలని అన్నారు. కార్యకర్తల్లోని సత్తాని వెలికితీసేం దుకు తాను ముందుంటానని రాహుల్ దిశానిర్దేశం చేశారు.

**ఐద్వా ఆధ్వర్యంలో ఘనంగా**
## మహిళా దినోత్సవ వేడుకలు







**సత్తుపల్లి,తెలంగాణ ముచ్చట్లు:**

అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. సత్తుపల్లి పట్టణంలోని నవభారత్ డిగ్రీ కళాశాలలో మహిళా సంఘం అధ్యక్షు రాలు పాకలపాటి ఝాన్సీ నేతృత్వంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా హాజరైన డాక్టర్ వసుమతి దేవి, డాక్టర్ నవ్య మాట్లాడుతూ, సమాజంలో మహిళలను చిన్నచూపు చూడాల్సిన అవసరం లేదని, వారు అన్ని రంగాల్లో ముందుకు సాగేందుకు ప్రోత్సహి ంచాల్సిన అవసరం ఉందని తెలిపారు. మహిళలు కుటుంబ నిర్వహణలో కీలక పాత్ర పోషించడమే కాకుం డా, వివిధ రంగాల్లో తమ ప్రతిభను చాటుతు న్నారని, వారి హక్కులను పరిరక్షించేందుకు సమర్థ మైన చట్టాలు రావాలని అన్నారు. అంతేకాక, మహిళా సాధికారత కోసం చట్టసభల్లో 33% రిజర్వేషన్ కల్పించాల్సిన అవసరం ఉందని, అన్ని రంగాల్లో పురోగమిం చేందుకు మహిళలకు మరింత సహాయపడాలని సూచించారు. ఈ సందర్భంగా డాక్టర్ వసుమతి దేవి, డాక్టర్ నవ్యను ఐద్వా సభ్యులు ఘనంగా సన్మానిం చారు. ఈ వేడుకల్లో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని, మహిళా సాధికా రతపై అవగాహన పెంచుకునేలా ఈ కార్యక్రమం ఉపయోగపడిందని ఐద్వా నేతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నవభారత్ డిగ్రీ కళాశాల చైర్మన్ గాదె నరసింహారెడ్డి, ఐద్వా కార్యదర్శులు చెరుకు రత్నకుమారి, పుష్పవల్లి, కవిత, బసవమ్మ, సత్యవతి, ప్రభావతి, కొచ్చర్ల జ్యోతి, కుమారి, కొచ్చర్ల శ్రీనివాస్, సిఐటియు నాయకులు మోరంపూడి పాండురంగారావు, రైతు సంఘం జిల్లా నాయకులు రావుల రాజబాబు, సిఐటియు జిల్లా నాయకులు సర్వేశ్వర రావు, భాస్కర్ పాల్గొన్నారు.

# తెలంగాణ ముచ్చట్లు సీఈవో రాజేష్ ఇంట్లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు





**హన్మకొండ, తెలంగాణ ముచ్చట్లు:**
అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ ముచ్చట్లు దినపత్రిక సీఈఓ రాజేష్ ఇంట్లో వేడుకలు ఘనంగా జరిగాయి. కుటుంబ సభ్యులతో కలిసి ఈ ప్రత్యేక వేడుకను జరుపుకుంటూ, మహిళల పాత్రను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా రాజేష్ తన కుమార్తె అమూ ల్యతో కలిసి తన సతీమణి అయినా తెలంగాణ ముచ్చట్లు దినపత్రిక ఎండీ బొల్లెపాక శ్రీలేఖకు, తన మాతృమూర్తి అయినా బొల్లెపాక బాబమ్మకు శుభాకాంక్షలు తెలియజేశారు. వారి సేవలను గుర్తిస్తూ ప్రత్యేకంగా బహుమతులు అందజేశారు. కుటుంబంలో మహిళలు భవిష్యత్ తరాలకు మార్గదర్శకులుగా ఉంటారని, వారి ప్రోత్సాహం, ప్రేమ, పట్టుదలతో సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. కేవలం కుటుంబ స్థాయిలోనే కాకుండా సమాజానికి మహిళల కృషి అనితర సాధ్యం అని ఆయన పేర్కొన్నారు. మహిళా దినోత్సవం మహిళల హక్కులను గుర్తుచేసే రోజుగా, వారి సాధనలకు గౌరవం ఇచ్చే రోజుగా మారాలని ఆకాంక్షించారు. ఈ ప్రత్యేక వేడుకలో కుటుంబ సభ్యులు, సన్నిహితులు పాల్గొన్నారు. అనంతరం, సంతోషాన్ని భాగస్వామ్యం చేసుకుంటూ స్వీట్లు పంచుకున్నారు. ఈ కార్యక్ర మంలో వారి కుటుంబ సభ్యులు బొల్లెపాక యాదగిరి, రమేష్ అనూష, తను శ్రీ,భవ్యశ్రీ పాల్గొన్నారు.



# బడ్జెట్ సమావేశాలకు కేసీఆర్

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**
తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ ఏడాది గ్యాప్ తరువాత అసెంబ్లీకి వచ్చేందుకు సిద్దమైయ్యారనే వార్త బిఆర్ఎస్ క్యాడర్‌లో మాంచి జోష్ నింపింది. అవును మీరు వింటున్నది నిజమే, ఈ నెల 12వ తేది నుండి జరగనున్న తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు హాజరైయ్యేందుకు కేసీఆర్ నిర్ణయించుకున్నారట. సరిగ్గా ఏడాది క్రితం బడ్జెట్ సమావేశాలకు అసెంబ్లీకి వచ్చినా, అది ఒక్కరోజే, అలా బడ్జెట్ అవ్వగానే, ఇలా మీడియా పాయింట్‌లో మాట్లడి వెళ్లిపోయారు. అది మొదలు ఆ తరువాత అసెంబ్లీ వైపే కన్నెత్తి చూడలేదు గులాబి బాస్ . కానీ సారి అలా కాదట, అది కొత్త ప్రభుత్వం కాబట్టి వదిలేశాం, ఇప్పుడు అలా కాదు..గులాబి గట్టిదెబ్బ ఎలా ఉంటుందో చూపిస్తామంటున్నారట కేసిఆర్. తాజాగా క్యాబినేట్ నిర్ణయంతో అసెంబ్లీ సమావేశాల తేదీలు ఖరారైయ్యాయి. ఈనెల 12వ తేది నుండి 27వ తేది వరకూ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జరగబోతున్నాయి. ఈనేపథ్యంలో సమావేశాల మొదటి రోజునుండే ఈసారి కేసీఆర్ హాజరుకాబోతున్నారని సన్నిహితుల చెప్పేశారట. గత ఏడాది బడ్జెట్ అవ్వగానే రావడం కాకుండా ఈసారి బడ్జెట్‌లో లోపాలు, కేటాయింపులను ఎత్తిచూపడంతోపాటు ,పెండింగ్ ప్రాజెక్టుల మొదలు ఆరు గ్యారంటీల వరకూ అసెంబ్లీలోనే రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి చుక్కలు చూపించాలని ఫిక్స్ అయ్యారట కేసిఆర్. ఇప్పటి నుండి క్యాడర్ కు సంకేతాలు ఇవ్వడంతోపాటు అధికార పార్టీని ఇరుకున పెట్టే వ్యూహాలకు పదునుపెట్టార పెద్దాయన. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తరువాత ఎక్కువశాతం ఫామ్ హౌస్ నుండే పార్టీని నడిపిస్తున్న కేసిఆర్. గత ఏడాది మూడు సార్లు మాత్రమే తెలంగాణ భవన్ లో పార్టీనేతలు, కార్యకర్తలతో విస్తృతస్థాయి సమావేశాలు నిర్వహించారు. రెండు వారాల క్రితం జరిగిన పార్టీ సమావేశంలో ఇకపై ప్రజలకు అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. అంతేకాదు అన్ని గమనిస్తున్నాని , నేను కొడితే దెబ్బ ఎలా ఉంటదో చూపిస్తానంటూ హాట్ కామెంట్స్ తో బిఆర్ ఎస్ క్యాడర్ లో కొత్త జోష్ నింపారు. అలా దాదాపు తక్కువ సందార్భాల్లో మాత్రమే బయటకు వస్తూ, అరుదుగా మాత్రమే మాట్లడుతున్న కేసీఆర్ పై గత కొంత కాలంగా అధికార కాంగ్రెస్ గట్టిగానే కౌంటర్ ఇస్తోంది. దమ్ముంటే అసెంబ్లీకి వచ్చి మాట్లడాలి కేసిఆర్ అంటూ ఆ పార్టీ మంత్రులు బహిరంగ సవాలు విసురుతున్నారు. ఎవరు ఇంతలా టార్గెట్ చేసినా , వ్యూహాత్మక మౌనం వహించిన కేసిఆర్ ఇప్పుడు అసెంబ్లీకి వెళ్లాల్సిన టైమొచ్చిందని ఫిక్సైయ్యాట. ఆరు గ్యారెంటీల అమలులోనూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇబ్బందులు ఎదుర్కొంటోంది. పథకాలు అమలు ప్రారంభించినా, లబ్ధిదారుల నుండి విమర్శలు వినిపిస్తున్నాయి. నిరుద్యోగుల ఆందోళనలు,రైతుల సాగునీటి కష్టాలు, ఆర్థిక భారంతో రైతు ఆత్మహత్యలు, ముందుకు సాగని సాగునీటి ప్రాజెక్టులు ఇలా వీటికితోడు రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చేందుకు ఇచ్చిన 420హామీలు ఇలా ఇవన్నీ నిలదీయాల్సిన సమయం ఇదేనని భావించిన గులాబి బాస్ రాబోయే అసెంబ్లీ సమావేశలు వేదికగా దూసుకుపోనున్నారటఇదిలా ఉంటే కేసీఆర్ అసెంబ్లీకి రావడంలేదంటూ హైకోర్టులో ఇప్పటికే పిటీషన్ దాఖలైయ్యింది. అనర్హత వేటు కూడా వెంటాడుతోంది. ఈ నేపథ్యంలో ఇక దుమ్మా కొట్టడం అన్ని విధాలా అనుకూలం కాదనే రంగంలోకి దిగుతున్నట్లు సమాచారం. అయితే బిఆర్స్ కేడర్ నుండి విభిన్న వాదనలు విపిస్తున్నాయి. కేసిఆర్ వయసుకు కూడా గౌరవం ఇవ్వకుండా కాంగ్రెస్ నేతలు అసెంబ్లీలో దిగజారి మాట్లడతారు, దూరంగా ఉంటే మంచదని కొందరంటుంటే, కాదు కేసిఆర్ రావాలి, రేవంత్ ప్రభుత్వాన్ని అసెంబ్లీనే నిలదీయాలని మరో వర్గం నేతలు భావిస్తున్నారట. మొత్తానికి ఎవరి అభిప్రాయం ఎలా ఉన్నా కేసిఆర్ మాత్రం అసెంబ్లీకి ఈసారి కచ్చితంగా వస్తున్నారని ఆయన సన్నిహితులు తేల్చేశారు.

# కృష్ణ మాదిగ సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం



**ధర్మసాగర్,తెలంగాణ ముచ్చట్లు:**
పద్మశ్రీ అవార్డు గ్రహీత, మరో అభినవ అంబేద్కర్‌గా గుర్తింపు పొందిన మందకృష్ణ మాదిగ సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ధర్మసాగర్ మండల కేంద్రంలోని ఎస్సీ కమ్యూనిటీ హాల్లో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శాంతి సాగర్ మాదిగ ఆధ్వర్యంలో మండల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ జాతీయ పొలిట్ బ్యూరో సభ్యులు బొడ్డు దయాకర్ మాదిగ, ఎక్స్ జెడ్పిటిసి, స్టాండింగ్ కమిటీ చైర్మన్ (జనగాం) మారపాక రవి, ఎక్స్ ఎంపీపీ గుర్రం యాదగిరి, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు చాడ కుమార్, ఎక్స్ ఎంపీపీ రాజారపు యాదగిరి, ఎక్స్ ఎంపీపీ గాదెపాక అయోధ్య, టిపిసిసి రియల్ ఎస్టేట్ కన్వీనర్ కనకం రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాదిగ సామాజిక వర్గానికి చెందిన ప్రజాప్రతినిధులు, పత్రిక విలేకరులు, నాయకులు, అలాగే కృష్ణ మాదిగ అభిమానులు ప్రతి ఒక్కరు మార్చి 18న జరిగే సన్మాన సభకు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బొడ్డు ప్రభుదాస్, ఎంఎస్పీ జిల్లా అధికార ప్రతినిధి గంగారపు శ్రీనివాస్ మాదిగ, టిడిపి నియోజకవర్గ నాయకుడు బైరపాక ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మాచర్ల రవి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు పుట్ట నవీన్, మాజీ సర్పంచ్ మంద ఆరోగ్యం, టిఆర్ఎస్ పార్టీ నాయకుడు గుర్రం శీను, బీఆర్ఎస్ యూత్ నాయకుడు కమలేష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు గాజుల సది, కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు బైరపాక బాలస్వామి, బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు బొడ్డు రమణాకర్, బొడ్డు ప్రభుదేవ్, బొడ్డు విప్లవ్ కుమార్, బొడ్డు వంశీ, కొట్టే శంకర్ తదితరులు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్‌గా ఒగ్గు ప్రమాణ స్వీకారం





**-సత్కరించిన ఎమ్మెల్యే మట్టా దంపతులు**

**సత్తుపల్లి,తెలంగాణ ముచ్చట్లు:**
ఖమ్మం జిల్లా వేంసూరు మండల పరిధిలోని కందుకూరు గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్‌గా ఒగ్గు సత్యనారాయణ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమానికి వివిధ స్థాయిలకు చెందిన ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు, భక్తులు హాజరయ్యారు. ఈ మహోత్సవంలో ప్రత్యేక అతిథులుగా హాజరైన సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ మట్టా విజయ్ కుమార్ ఒగ్గు సత్యనారాయణ రెడ్డిని శాలువాతో సత్కరించారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆలయ అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, వైస్ చైర్మన్ గొర్ల వెంకట ప్వారెడ్డి, వేంసూరు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాసర చంద్రశేఖర్ రెడ్డి, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పుచ్చకాయల సోమిరెడ్డి, వేంసూరు మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు.

# మహిళా చైతన్యమే సమాజ చైతన్యం





**-టీఎస్ యుటిఎఫ్ సత్తుపల్లి డివిజన్ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు**

**సత్తుపల్లి,తెలంగాణ ముచ్చట్లు:**
మహిళలు చైతన్యం పొందినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి నిర్మలకుమారి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని టీఎస్ యుటిఎఫ్ సత్తుపల్లి డివిజన్ కార్యాలయంలో వేడుకలు ఘనంగా జరిగాయి. తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, మహిళా నాయకులు పాల్గొన్నారు. ఉపాధ్యాయురాలు కిషోరి అధ్యక్షతన జరిగిన సదస్సులో నిర్మలకుమారి మాట్లాడుతూ, "పూర్వకాలంలో మహిళలు కేవలం వంటగదికే పరిమితమయ్యేవారు. మహాత్మ జ్యోతిరావు పూలే వంటి మహానుభావుల ఆదర్శాలను అనుసరించి విద్యావంతులుగా మారి, నేడు అన్ని రంగాల్లో పురోగతి సాధిస్తున్నారు" అని అన్నారు. "మహిళా ఉపాధ్యాయుల పాత్ర సమాజంలో అత్యంత కీలకమైనది. కుటుంబ బాధ్యతలను నిర్వర్తించడంతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ, లింగ వివక్ష, బాలికలపై లైంగిక దాడుల వంటి సమస్యలపై వారికి చైతన్యం కల్పించడం అవసరం. మహిళల హక్కుల పరిరక్షణ కోసం ఉద్దేశించిన చట్టాలపై అవగాహన పెంపొందించాలి" అని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కనకదుర్గ, పుష్ప, శిరీష, భారతి. మహిళా ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హాజరైన ఈ వేడుకల్లో సీనియర్ రిటైర్డ్ ప్రధానోపాధ్యాయురాలు ఉమా సుందరిను ఘనంగా సత్కరించారు.

## ఏడ్యుకేషన్ ఫెయిర్‌కు అపూర్వ స్పందన

**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు :**
ఓరియంట్ స్పెక్ట్రా అధ్వర్యంలో అంతర్జతీయ ఏడ్యుకేషన్ ఫెయిర్‌కు అపూర్వ స్పందన లభించింది. బంజారాహిల్స్‌లోని తాజ్ డెక్కన్ హోటల్‌లో ఒక రోజు ఎడ్యుకేషన్ ఫెయిర్ ఘనంగ ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఓరియంట్ స్పెక్ట్రా మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ విదేశాల్లో చదువు కోవాలి అనే విద్యార్థులకు ఇ వేదిక చక్కని అవకాశం అని అన్నారు. వివిధ దేశాల్లోని యూనివర్శిటీలు అందిస్తున్న కోర్సులు, ఫీజులు, హాస్టల్ సదుపాయాలు, ఉద్యోగ అవకాశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. యాభైపైగా విదేశీ యూనివర్సిటీల నుంచి ప్రతిని ధులు వచ్చారు అని అన్నారు. విద్యార్థులకు విదేశాలకు ఎలా వెళ్ళాలి ఎలా చదువు కోవాలి అన్నారు.



## మహిళలను రక్షించుకుందాం మహిళా హక్కులను కాపాడుకుందాం

**-మహిళా సమస్యలపై పోరాడుదాం**

**-మహిళా సమైక్య సత్తుపల్లి డివిజన్ కన్వీనర్ ఎస్ కె రంజాన్ బీ**

**సత్తుపల్లి,తెలంగాణ ముచ్చట్లు:**
మహిళా హక్కులను కాపాడేందుకు, మహిళా సమస్యలపై పోరాటం చేయాల్సిన అవసరం ఉందని సిపిఐ తెలంగాణ మహిళా సమాఖ్య సత్తుపల్లి డివిజన్ కన్వీనర్ ఎస్కే. రంజాన్ బీ పిలుపునిచ్చారు. వేంసూరు మండలంలోని సిపిఐ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమాన్ని కేక్ కట్ చేసి ప్రారంభించిన అనంతరం ఎస్కే. రంజాన్ బీ మాట్లాడుతూ, "మహిళా హక్కుల కోసం అనేక పోరాటాలు సాగాయి. మహిళలకు ఓటు హక్కు, ఆస్తిలో సమాన వాటా, అన్ని రంగాల్లో పురోగతి కోసం మహిళా సమైక్య ఎన్ఎఫ్ఐడబ్ల్యూ నడిపించిన ఉద్యమాలు చారిత్రాత్మకమైనవి. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు సిపిఐ నాయకురాలు గీత ముఖర్జీ పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టినా, నేటి బిజెపి ప్రభుత్వం దీనిని అడ్డుకుంటోంది" అని విమర్శించారు. 'మహిళా సమస్యల పరిష్కారానికి, మహిళా హక్కుల రక్షణ కోసం ఎన్ఎఫ్ఐడబ్ల్యూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక, మహిళా వ్యతిరేక విధానాలపై పెద్ద ఎత్తున పోరాటం కొనసాగించనుంది" అని తెలిపారు. అనంతరం సీనియర్ మహిళలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మహిళా సమైక్య డివిజన్ కన్వీనర్ ఎస్కే. రంజాన్ బీ, కర్రీ రాజమ్మ, మిట్టపల్లి సత్యవతి, లోకా సామ్రాజ్యం, చిల్లగొల్ల పార్వతి, సూరమ్మ, పిల్లి నిర్మల, ఎస్కే. సైదాబీ, ఎస్కే. సలీమా, కోతాడి వెంకటమ్మ, తుమ్మల అంజమ్మ, సుభద్ర, జయలక్ష్మి, విజయలక్ష్మి, సుగుణ, ఆయేషా, జములమ్మ, రాణి ఇందిరా, సుశీల తదితరులు పాల్గొన్నారు.

### మహిళా దినోత్సవ వేడుకలో అవార్డు
## అందుకున్న సనం సాగరిక



**హన్మకొండ,తెలంగాణ ముచ్చట్లు :**
అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని హన్మకొండ జిల్లా కేంద్రంలోని కాళోజీ కళాక్షేత్రంలో నిర్వహించిన అవార్డు ప్రధానోత్సవంలో డీఆర్‌డీఏ కార్యాలయంలో విజిలెన్స్ విభాగంలో పనిచేస్తున్న సనం సాగరికకు అవార్డు లభించింది. శనివారం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి చేతుల మీదుగా సాగరిక అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ "సేవా రంగంలో నా కృషికి గుర్తింపు రావడం గర్వంగా ఉంది. ఈ అవార్డు మరింత బాధ్యతతో పనిచేయాల్సిన అవసరాన్ని గుర్తు చేస్తోంది" అని అన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, మహిళా నేతలు, వివిధరంగాల్లో విశేష కృషి చేసిన మహిళలు పాల్గొన్నారు.

## సెయింట్ ఆన్స్ స్కూల్ ఆఫ్ నర్సింగ్‌లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు




**ఖాజీపేట, తెలంగాణ ముచ్చట్లు:**
అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని సెయింట్ ఆన్స్ స్కూల్ ఆఫ్ నర్సింగ్‌లో వేడుకలు ఎంతో ఉత్సాహభరితంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థినులు, ఉపాధ్యాయులు, ప్రత్యేక అతిథులు పాల్గొని మహిళల హక్కులు, సాధనల గురించి చర్చించారు. ఈ సందర్భంగా నర్సింగ్ విద్యార్థినులు మహిళా సాధికారతపై ప్రదర్శనలు ఇచ్చారు. మహిళా శక్తిని ప్రతిబింబించేలా ఆసక్తికరమైన నాటికను ప్రదర్శించారు. మహిళల సమాన హక్కులపై అవగాహన కల్పిస్తూ విద్యార్థినులు ప్రసంగించారు. అనంతరం, మహిళా సాధికారతకు సంబంధించి చర్చా కార్యక్రమం నిర్వహించబడింది. మహిళల పాత్రను గౌరవిస్తూ వారికి ప్రత్యేకంగా బహుమతులు అందజేశారు. చివరిగా, వేడుకల్లో పాల్గొన్న వారందరికీ స్వీట్లు పంచి సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారంతా మహిళా దినోత్సవం స్ఫూర్తితో మరింత చైతన్యవంతంగా ముందుకు సాగాలని సంకల్పించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, మహిళల హక్కుల పరిరక్షణ, సమానత్వం కోసం సమాజం కృషి చేయాలని, యువత ఈ మార్గంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ మహిళా ఉపాధ్యాయులు దివ్య,కావ్య, శృతి,ప్రీతీ ,దీపికా, స్వర్ణ, మమతా, అరుణ, స్వాతి, ప్రియా, దయ,సుప్రియ సీనియర్ నర్సింగ్ స్టాఫ్, విద్యార్థినులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# సమాజంలో సామరస్యాన్ని, శాంతిని కొనసాగించుకోవాలి

- తెలంగాణ రాష్ట్ర హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్ పాల్
- హనుమకొండ కాళోజీ కళాక్షేత్రంలో జాతీయ లోక్ అదాలత్, సామాజిక వర్గ మధ్యవర్తిత్వ కార్యక్రమం ప్రారంభోత్సవం
- కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి కె. లక్ష్మణ్, తదితరులు









**హనుమకొండ, తెలంగాణ ముచ్చట్లు :**
సామాజిక వర్గ మధ్యవర్తిత్వ చట్టం ద్వారా సమూహాల మధ్య ఏర్పడ్డ విభేదాలు, వైరుధ్యాలను ప్రారంభ దశలోనే పరిష్కరించుకోవడం ద్వారా డబ్బు, సమయం వృధా కాకుండా, సమాజంలో సామరస్యాన్ని, శాంతిని కొనసాగించుకోవచ్చునని తెలంగాణ రాష్ట్ర హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్ పాల్ అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా బాలసముద్రంలోని కాళోజీ కళాక్షేత్రంలో హనుమకొండ, వరంగల్ జిల్లాల న్యాయ సేవాధికార సంస్థల ఆధ్వర్యంలో జాతీయ లోక్ అదాలత్, సామాజిక వర్గ మధ్యవర్తిత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్ పాల్ ముఖ్య అతిథిగా హాజరు కాగా రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె. లక్ష్మణ్, రెండు జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు రమేష్ బాబు, విబి నిర్మలా గీతాంబ, ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన కలెక్టర్లు, ఐపీఎస్ అధికారులు హాజరయ్యారు. జాతీయ లోక్ అదాలత్, సామాజిక వర్గ మధ్యవర్తిత్వ చట్టంపై రాష్ట్ర హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్ పాల్ ప్రసంగిస్తూ..చిన్న చిన్న తగదాలకు కోర్టుల చుట్టూ, పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరగకుండా కుల పెద్దలను సంప్రదించవలసిన రోజులు రావాలని కోరారు. పూర్వపు రోజులలో సామాజిక వర్గ పెద్దల సమక్షంలోనే సమూహాల మధ్య నెలకొన్న విభేదాలు, వైరుధ్యాలను పరిష్కరించుకునే వారని పేర్కొన్నారు. సమాజంలో చిన్నచిన్న సమస్యలు తలెత్తిన కోర్టులను, పోలీస్ స్టేషన్లను ఆశ్రయిస్తున్నారని, అలాంటివి కింది స్థాయిలోనే పరిష్కరించుకుంటే మేలు అని పేర్కొన్నారు. మధ్యప్రదేశ్ రాష్ట్రంలో సామాజిక వర్గ మధ్యవర్తిత్వం ద్వారా ఎన్నో కేసులను, తగాదాలను పరిష్కరిస్తున్నారని తెలిపారు. ఆ రాష్ట్రంలోని మాదిరిగా తెలంగాణ రాష్ట్రంలో కూడా సామాజిక వర్గ మధ్యవర్తిత్వం ద్వారా వైరుధ్యాల పరిష్కారానికి నూతన ఒరవడికి శ్రీకారం చుట్టినట్లు పేర్కొన్నారు. తమ చుట్టూ ఉన్న సమూహాలలో నెలకొనే విభేదాలు, వైరుధ్యాలను పరిష్కరించేందుకు ఔత్సాహికులు సామాజిక వర్గ మధ్యవర్తిత్వం వాలంటీర్లుగా సేవలు అందించేందుకు ముందుకు రావాలన్నారు. తేదీ 8.3. 2025 శనివారం కాళోజీ కళాక్షేత్రం హనుమకొండలో జరిగిన కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్‌పై అవగాహన కార్యక్రమంలో హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజయ్ పాల్ హాజరై మాట్లాడుతూ "కమ్యూనిటీ మధ్యవర్తిత్వ కేంద్రంలో మధ్యవర్తులుగా ఉన్న కుల పెద్దలు శిక్షణ పొందిన వారై ఉంటారు కనుక ఇరుపక్షాలకు పరస్పర ఆమోదయోగ్య మైన రీతిలో వివాదాన్ని పరిష్కరించుకోవడానికి వీలు ఉంటుంది. కమ్యూనిటీ మధ్యవర్తిత్వ కార్యక్రమం ప్రతి జిల్లాలో ప్రతి గ్రామాలలో అమలు చేయబడుతుంది. దీనిద్వారా ప్రజలకు మేలు కలుగుతుందని ఆశిస్తున్నాం.సామూహిక మధ్యవర్తిత్వ కేంద్ర మధ్యవర్తులు ఎలాంటి ఒత్తిళ్లకు లొంగకుండా ఎలాంటి ప్రలోభాలకులోను కాకుండా పక్షపాత వైఖరి చూపించకుం డా న్యాయబద్ధంగా వివాదాలను పరిష్కరిస్తారు అని తెలిపారు. కమ్యూనిటీ మధ్యవర్తిత్వ కేంద్రం లో మధ్యవర్తులుగా పనిచేయుటకు వరంగల్ జిల్లా నుండి అన్ని కులాల పెద్దలు, అనుభవస్తులు అధిక సంఖ్యలో ఇంట్రస్ట్ చూపినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తి కె.లక్ష్మణ్ వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బి.నిర్మలా గీతాంబ, హనుమ కొండ జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.హెచ్. రమేష్ బాబు, మెంబర్ సెక్రెటరీ సి.హెచ్. పంచాక్షరి, వరంగల్, హనుమకొండ, ములుగు, జనగాం, మహబూబాబాద్, జయశం కర్ భూపాలపల్లి జిల్లాల కలెక్టర్‌లు డాక్టర్ సత్య శారద, పి.ప్రావీణ్య, డాక్టర్ దివాకర టియస్, రిజ్వానా భాష షేక్, అద్వైత్ కుమార్ సింగ్, రాహుల్ శర్మ, వరంగల్ కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా, వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకాడే, సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ సుధీర్ రామనాథ్ కేకన్, కిరణ్ ఖారే, వరంగల్, హనుమకొండ జిల్లాల న్యాయవాదుల సంఘం అధ్యక్షులు టి. జీవన్ గౌడ్, ఎం.రమేష్ బాబు, బార్ కౌన్సిల్ మెంబర్ సిరికొండ సంజీవరావు,సంఘాల పెద్దలు న్యాయవాదులు, తదితరులు పాల్గొన్నారు.

# రూ.9.03 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జీఎస్సార్..





**మొగుళ్లపల్లి, తెలంగాణ ముచ్చట్లు :**
భూపాలపల్లి నియోజకవర్గం మొగుళ్లపల్లి మండలంలోని వివిధ గ్రామాలలో ఈరోజు శనివారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు రూ.9.03 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ముందుగా ఉదయం మండలంలోని ఆకినపల్లిలో ఆకినపల్లి గ్రామం నుండి ఇల్లంతకుంట మండలం వంతడుపుల గ్రామం వరకు నూతన బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం పెద్దకోమటిపల్లి గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. పర్లపల్లిలో సీసీ రోడ్లు మరియు సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. మొట్లపల్లి నుండి పర్లపల్లి గ్రామం వరకు బీటీ రోడ్డు రెన్యువల్ పనులకు శంకుస్థాపన చేశారు. మెట్టుపల్లి గ్రామం నుండి పాతర్లపాడు గ్రామం వరకు బీటీ రెన్యువల్ పనులకు శంకుస్థాపన చేశారు. నర్సింగాపూర్ నుండి వెంకటేశ్వర్లపల్లి వరకు బీటీ రెన్యువల్ పనులకు శంకుస్థాపన చేశారు. అదే విధంగా, బంగ్లాపల్లిలో నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. కాసుల పాడు నుండి వేములపల్లి, పిడిసిల్ల నుండి పర్ల పల్లి, మల్కలపల్లి నుండి కొర్కిశాల వరకు బీటీ రెన్యువల్ పనులకు శంకుస్థాపన చేశారు. పిడిసిల్ల, మొగుళ్లపల్లి మండల కేంద్రంలో సీసీ రోడ్లు, మొగుళ్లపల్లి మండల కేంద్రంలో పద్మశాలి కమ్యూనిటీ హాల్, రంగాపూర్ గ్రామంలో సైడ్ డ్రైనేజీ, సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన చేశారు. పర్లపల్లి గ్రామంలో ఎమ్మెల్యేకు మహిళలు బొట్టు పెట్టి, శాలువాలు కప్పి, మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. ఈరోజు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే పర్లపల్లి నుండే శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అక్కడ మీడియాతో మాట్లాడుతూ.. ఈ రోజు మహిళలందరికీ శుభ దినమని, మహిళలు ఆర్థికంగా ఎదిగే విధంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందన్నారు.

ఇందిరమ్మ రాజ్యం, ప్రజా ప్రభుత్వం వచ్చిన వెనువెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పించిందని తెలిపారు. ఉచిత ప్రయాణమే కాకుండా ఆ బస్సులకు ఓనర్లుగా మహిళలను చేయడం ప్రజా ప్రభు త్వం చేపట్టిన విజయమని అన్నారు. ప్రతీ మహిళ ఆర్థికంగా ఎదగాలని, ప్రతి కుటుంబం అభివృద్ధి చెందాలని, అన్ని రంగాల్లో వారిని ముందంజలో ఉంచాలనే లక్ష్యంతో పనిచేస్తున్న ట్లు తెలిపారు. ఉచిత ప్రయాణం నుంచి బస్సు ఓనర్లుగా మహిళలను మార్చిన ఏకైక ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని అన్నారు. ఈరోజు పది మందికి ఉపాధి కల్పించే విధంగా మహిళలు ఎదిగారని అన్నారు. అదేవిధంగా, బంగ్లాపల్లి గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో మండలంలోని ఎనిమిది గ్రామ పంచాయతీల సెక్రటరీలు ఆయా గ్రామాల్లో వంద శాతం పన్నులు వసూలు చేసినందుకు వారికి ఎమ్మెల్యే శాలువాలు కప్పి సన్మానం చేశారు

# కృష్ణ మాదిగ సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా విజయవంతం చేద్దాం



**ధర్మసాగర్, తెలంగాణ ముచ్చట్లు :**
పద్మశ్రీ అవార్డు గ్రహీత మరో అభినవ అంబేద్కర్ మందకృష్ణ మాదిగ సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేయుటలో భాగంగా ఈరోజు ధర్మసాగర్ మండల కేంద్రంలోని ఎస్సీ కమ్యూనిటీ హాలులో బొడ్డు శాంతి సాగర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో మండల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగ బొడ్డు దయాకర్ మాదిగ ఎమ్మార్పీఎస్ జాతీయ పొలిట్ బ్యూరో సభ్యులు, మారపాక రవి ఎక్స్ జెడ్పిటిసి, స్టాండింగ్ కమిటీ చైర్మన్ జనగాం, గుర్రం యాదగిరి ఎక్స్ ఎంపీపీ, చాడ కుమార్ బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు,రాజారపు యాదగిరి ఎక్స్ ఎంపిపి, గాదెపాక అయోధ్య ఎక్స్ ఎంపీపీ, కనకం రమేష్ టిపిసిసి రియల్ స్టేట్ కన్వీనర్, గార్లు పాల్గొని మాట్లాడుతూ ఘనపూర్ నియోజకవర్గంలో ఉండు మాదిగ ప్రజాప్రతినిధులు, మాదిగ పత్రిక విలేకరులు,మాదిగ నాయకులు, కృష్ణ మాదిగ అభిమానులు ప్రతి ఒక్కరు సన్మాన కార్యక్రమానికి హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు బొడ్డు ప్రభుదాస్ బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, గంగారపు శ్రీనివాస్ మాదిగ ఎంఎస్పీ జిల్లా అధికార ప్రతినిధి హన్మకొండ జిల్లా, బైరపాక ప్రభాకర్ టిడిపి నియోజకవర్గ నాయకులు, మాచర్ల రవి కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు, పుట్ట నవీన్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మంద ఆరోగ్యం మాజీ సర్పంచ్, గుర్రం శీను టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కమలేష్ బి ఆర్ ఎస్ యూత్ నాయకులు, గాజుల సది కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, బైరపాక బాలస్వామి కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు,బొడ్డు రమణాకర్ బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు, మండల యూత్ నాయకులు, బొడ్డు ప్రభుదేవ్, బొడ్డు విప్లవ్ కుమార్, బొడ్డు వంశీ, కొట్టే శంకర్ మండలనాయకులు,యువత,పాల్గొన్నారు.




# మానవ మనుగడకు ఆధారం మహిళలే

**శాయంపేట, తెలంగాణ ముచ్చట్లు :**
మానవ మనుగడకు మహిళలే ఆధారం అని పరకాల ఏసిపి సతీష్ బాబు అన్నారు.స్థానిక పోలీస్ స్టేషన్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఎస్సై పరమేష్ ఆధ్వర్యంలో కేక్‌కట్ చేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పరకాల ఏసీపి సతిష్ బాబు పాల్గొని మాట్లాడుతూ సమాజ మార్పులో మహిళల కృషి ఎనలేనిది అన్నారు. మగవాళ్లకు దీటుగా మహిళలు అన్ని రంగాల్లో దూసుకెళ్తున్నారని కొనియాడారు. దేశం నలుమూలలో ఏదో ఒక ప్రాంతంలో నిత్యం మహిళలపై అరాచకాలు అఘాయిత్యాలు కొనసాగుతు న్నాయని, మహిళలు ఆత్మస్థైర్యంతో ముందు కెళ్లాలని సూచించారు. సమాజంలో మహిళల కోసం ప్రత్యేక చొరవ తీసుకొని ప్రభుత్వం ఎన్నో చట్టాలు అమలు చేసిందన్నారు. మహిళల భద్రత కోసం షీ టీం ఏర్పాటు చేసి భరోసా కల్పించిందన్నారు. సీఐ రంజిత్ రావు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందించి మహిళలకు అండగా నిలిచిందన్నారు. మహిళలకు అన్ని రంగాల్లో ముందుకు సాగేందుకు వీలుగా సంక్షేమ పథకాలను రూపొందించింది ప్రస్తుత సమాజంలో మహిళల పాత్ర ఎనలేనిదని అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహి స్తున్న మహిళ కానిస్టేబుల్స్ ఎస్ లులీనా, డి స్రవంతి, ఆసియా బేగం లను ఏసిపి సతీష్ బాబు,సీఐ రంజిత్ రావు, ఎస్సై పరమేష్ శాలువా కప్పి అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు.

# మహిళా దినోత్సవ వేడుకలు



**మందమర్రి టౌన్, తెలంగాణ ముచ్చట్లు :**
పట్టణంలో మహిళా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు గడ్డం రజని ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్‌కట్ చేసి ఈ కార్యక్రమాన్ని ఆనందోత్సవాల మధ్య ప్రారంభించారు ఈ సందర్భంగా పట్టణ మహిళ అధ్యక్షురాలు రజనీ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందని ప్రతి మహిళ ఆర్థికంగా బలపడాలని, సమాజంలో ఉన్నత స్థాయికి ఎదగాలనె ఉద్దేశంతో హైదరాబాదులోని పేరెడ్ గ్రౌండ్లో నిర్వహించనున్న ఇందిరా మహిళ శక్తి మిషన్ ను ఆవిష్కరిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అలాగే చెన్నూరు నియోజకవర్గ శాసనసభ్యుడు వివేక్ వెంకట్ స్వామి కి మహిళా దినోత్సవం సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాలలో ముందున్నారని సమాజంలో మహిళల ప్రాముఖ్యతను గుర్తించి వారికి తగిన ప్రాధాన్యతను కల్పించాలని పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో గోలేటి లక్ష్మి, కవిత, స్వరూప, మహేశ్వరి, లక్ష్మీ మౌనిక, సరిత, లావణ్య, లక్ష్మీ ప్రసన్న, నిర్మల, రమాదేవి, లలిత, భాగ్య పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి




**మందమర్రి టౌన్, తెలంగాణ ముచ్చట్లు :**
మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని పరకాల ఏసిపి సతీష్ బాబు అన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా కానిస్టేబుల్ అమూల్యను పరకాల ఏసిపి సతీష్ బాబు శాలువా కప్పి జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఏసీపీ సతీష్ బాబు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుండి అన్నింటిలో రాణించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పరకాల రూరల్ సిఐ రంజిత్ రావు పరకాల సిఐ క్రాంతి కుమార్ దామెర ఎస్సై అశోక్ కానిస్టేబుల్స్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు అన్ని రంగాల్లో సమానత్వం కావాలి



**హన్మకొండ, తెలంగాణ ముచ్చట్లు :**
మహిళలకు అన్ని రంగాల్లో సమానత్వం కావాలని రిటైర్డ్ ప్రొఫెసర్ డిపార్ట్మెంట్ ఆఫ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ అండ్ హెచ్ఆర్ఎం. ప్రొఫెసర్. వి. శోభ అన్నారు. శనివారం కాకతీయ విశ్వవిద్యాలయం ప్రభుత్వ పాలన మరియు మానవ వనరుల విభాగంలో విభాగాధిపతి ప్రొఫెసర్ పెదమళ్ళ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని "లింగ సమానత్వం-అభివృద్ధి" అనే అంశంపై విస్తృత ఉపన్యాసం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాలన,మానవ వనరుల విభాగం రిటైర్డ్ ప్రొఫెసర్ ప్రొఫెసర్.వి. శోభ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రస్తుత తరుణంలో మహిళలు ఆర్థిక సామాజిక రాజకీయ రంగాల్లో సాధికారత సాధించాలని అన్ని రంగాల్లో మహిళలు ముందుకు రావాలని అందుకు ప్రభుత్వాలు సహకరించాలని తద్వారానే సమాజ అభివృద్ధి జరుగుతుందని తెలియజేశారు. మరీ ముఖ్యంగా మహిళలు ఉన్నత విద్యలో ముందుకు రావడం ద్వారా కుటుంబం సమాజం బలోపేతం అవుతుందని తెలియజేశారు. పారా ఒలిపిక్స్‌లో పతకం సాధించిన రీసెర్చ్ స్కాలర్ డి. రమాదేవిను సత్కరించారు. ఈ కార్యక్రమంలో విభాగం బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్ డా.ఆకుతోట శ్రీనివాసులు, డాక్టర్.మామిడి లింగయ్య, డా. చీకటి శ్రీను, డా.బండి శ్రీను, డా.మోహన్ పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను విస్మరిస్తున్న పాలకులు

**వరంగల్, తెలంగాణ ముచ్చట్లు :**
కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలను విస్మరించి వినాశనకర విధానాలతో పాలన కొనసాగిస్తున్నాయని ఈ క్రమంలో ప్రజా సమస్యలు పేరుకుపోయి పేదలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటాలు ఏకైక మార్గమని అందుకు అనుగుణంగా కార్యకర్తలు నగర ప్రజలను సిద్ధం చేయాలని పిలుపునిచ్చారు ఈరోజు భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య) ఎంసిపిఐ(యు) వరంగల్ నగర ముఖ్య కార్యకర్తల సమావేశం నగర కార్యదర్శి సుంచు జగదీశ్వర అధ్యక్షతన స్థానిక ఓంకార్ భవన్లో జరిగింది ముఖ్య అతిథిగా పెద్దారపు రమేష్ మాట్లాడుతూ జనాభాపరంగా దినదినాభివృద్ధి చెందుతున్న వరంగల్ నగరంలో పేద మధ్యతరగతి ప్రజలు నివసించే కాలనీలు సమస్యలతో విలయతాండవం చేస్తున్న పట్టించుకునే నాధుడే లేడని, ఎన్నికల హామీలన్నీ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారాయని రాష్ట్రానికి వరంగల్ పట్టణాన్ని రెండో రాజధానిగా అభివృద్ధి చేస్తామని గొప్పలు చెప్పి కనీసం నిధులు కేటాయించక పోవడం సిగ్గుచేటనిపైగా వివిధ రకాల ప్రభుత్వ భూములు ప్రభుత్వ అధికారుల అన్నదండలతో యదేచ్ఛగా ఆక్రమించి అమ్మకాలకు కొనుగోలుకు పాల్పడుతున్న భూకబ్జాదారులు రెచ్చిపోతున్నారని పేదల నివాస స్థలాలకు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. మామునూరు ప్రాంతంలో ఎయిర్ పోర్టు అనేక పోరాటాల ఫలితంతో ప్రకటించి నప్పటికీ నిర్వాసితులకు అన్యాయం జరిగితే ఊరుకునే ప్రసక్తే లేదని 2013 భూ సేకరణ చట్టాన్ని వర్తింపజేసి నిర్వాసితుల కోరికల కనుగుణంగా తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. పేదల స్వాధీనంలో ఉన్న ప్రభుత్వ భూములను క్రమబద్ధీకరించి తక్షణమే ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేయాలని కోరారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుకు తక్షణమే పూనుకోవాలని అన్నారు. ఈ క్రమంలో నగర ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి ప్రజా పోరాటాలకు శ్రీకారం చుట్టాలని అందుకు నాందిగా గుర్తించిన సమస్యలపై మార్చి 12న మున్సిపల్ రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని అధికారుల స్పందన బట్టి పోరాటాల రూపకల్పనకు పూనుకోవాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్ జిల్లా కమిటీ సభ్యులు మాలి ప్రభాకర్ అప్పనపురి నరసయ్య యగ్గెని మల్లికార్జున్ నగర నాయకులు నలివెల రవి రాయినేని ఐలయ్య పరిమళ గోవర్ధన్ రాజు జటబోయిన నరసయ్య అనుమాండ్ల శివ అనూష తదితరులు పాల్గొన్నారు.



## మహిళలు సమానత్వం కోసం ఉద్యమించాలి: సీపీఎం




**నర్సంపేట, తెలంగాణముచ్చట్లు :**
పని గంటల తగ్గింపుకోసం, సమానత్వం కోసం, పని ప్రదేశంలో సౌకర్యాల కల్పన కోసం, పురుషులతో సమానంగా వేతనం కోసం 1857 మార్చి 8న అమెరికాలోని న్యూయార్క్ నగరంలో వేలాదిమంది యువతులు, మహిళలు విరోచితంగా పోరాడి కాల్చివేతకు గురై వీరనారీమణుల బలిదానంతో ప్రపంచ వ్యాప్తంగా అనేక హక్కులు సాధించుకున్న మహిళలు ఆ స్ఫూర్తితోనే నేటికీ తమపై జరుగుతున్న దాడులు ,హత్యలు అత్యాచారాలకు వ్యతిరేకంగా ఐక్యంగా సంఘటితంగా పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఎం పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్ అన్నారు. ఆయన మాట్లాడుతూ ఆనాడు సమానత్వం కోసం పోరాడి అమరులైన వీరవనితల బలిదానం రోజునే అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా నిర్వహించు కుంటున్నామని మహిళా ఉద్యమాలకు స్ఫూర్తిదాయ కమైన రోజుగా నిలిచిందని అన్నారు.

ఆకలి కడుపులతో చావడం కన్నా పోరాడుతూ చావడం మేలు అంటూ తెగువ ప్రదర్శించిన వీరనారీమణులు ఆనాటి అమ రులు అని అన్నారు. భవిష్యత్తు పోరాటాలకు స్త్రీ జాతిని సహాయం చేసింది మార్చి 8 అని అన్నారు. ఆ పోరాట ఫలితంగానే దేశంలో బాల్య వివాహాల నిషేధ చట్టం, ప్రత్యేక వివాహ చట్టం, వరకట్నం నిషేధ చట్టం , సమాన పనికి సమాన వేతనం చట్టం , కుటుంబ కోర్టు చట్టం, మహిళలను అసభ్యంగా చిత్రించటాన్ని నిరోధించే చట్టం, ఆస్తి హక్కులో సమాన హక్కు చట్టం, భ్రూణ హత్యల నిరోధక చట్టం, ర్యాగింగ్ నిరోధక చట్టం, గృహహింస నిరోధ క చట్టం, నిర్భయ చట్టం లాంటి అనేక చట్టాలు వచ్చాయని తెలియజేశారు. కేంద్రంలోని బిజెపి పాలనలో 2023 -2024 సంవత్సరంలో నాలుగు లక్షల 70 వేల కేసులు నమోద అయ్యాయని అన్నా రు. బిజెపి పాలిత రాష్ట్రాలలో మహిళలపై దాడులు హత్యలు, అత్యాచారాలు పెద్ద ఎత్తున కొనసాగుతు న్నాయని ఆవేదన వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో ,సీపీఎం పట్టణ కమిటీ సభ్యులు ఎండీ ఫరిదా, బిత్ర స్వప్న, ఉదయగిరి నాగమణి,నాయకులు బి లక్ష్మి, గణిపాక ఇంద్ర, ఉదయగిరి సరిత జెట్టి విజయ లక్ష్మి, ఇప్ప సమత తదితరులు పాల్గొన్నారు.

## రైతుల ఆత్మహత్యలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి



**వరంగల్, తెలంగాణ ముచ్చట్లు :**
రైతుల ఆత్మహత్యలకు ప్రభుత్వాలదే బాధ్యత వహించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్ అన్నారు. దుగ్గొండి మండలం మాందాపురం గ్రామంలో ఆత్మహత్య చేసుకున్న మిర్చి కౌలు మహిళ రైతు గంధం లక్ష్మి కుటుంబాన్ని తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ బృందం పరామర్శించింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ తేదీ 3-3-25 రోజున ఆత్మహత్య చేసుకున్న గంధం లక్ష్మి, భర్త ఇద్దరు కుమారులతో కలిసి తేదీ- 24-2-25 రోజున వరంగల్ ఏనుమాముల మార్కెట్‌కు మిర్చిని అమ్ముటకు వచ్చారన్నారు. మిర్చికి ధర తక్కువ పలకడం ఓ పక్కన దిగుబడి రాక తెచ్చిన అప్పులు ఏ విధంగా కట్టాలి అని మనోవేదనకు గురై ఇంట్లో ఎవరు లేని సమయంలో తేదీ 27-2- 25 పురుగుల మందు తాగిందన్నారు. గమనించిన ఇరుగుపొరుగు వారు స్పందించి ఎంజిఎం హాస్పటల్‌కు తరలించగా చికిత్స పొందుతూ తేదీ 3-3-25 రోజున మరణించిందన్నారు. సొంతంగా మూడు ఎకరాల భూమి మరో 6 ఎకరాల భూమిని కౌలుకు తీసుకుని సుమారుగా 10 సంవత్సరాల పంటలు పండిస్తున్నారన్నారు.ఇంతకుముందే సొంత భూమి 3ఎకరాల భూమిని అమ్ముకొని అప్పు కట్టినప్పటికీ ఇంకా సుమారుగా 10లక్షల రూపాయలు మిగిలి ఉండడం వలన లక్ష్మి పురుగుల మందు తాగి ఆత్మ హత్యకు పాల్పడిందన్నారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు మిర్చికి మద్దతు ధర ప్రకటించి బాధిత కుటుంబానికి 5లక్షల రూపాయలు తక్షణమే ఎక్స్‌గ్రేషియా అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఓదెల రాజయ్య, మండల కార్యదర్శి లాడే మోహన్ రావు జిల్లా కమిటీ సభ్యుల గుండెకారి రాజేశ్వరరావు మాందాపురం సొసైటీ ఎక్స్ చైర్మన్ శోభన్ బాబు ఆడెపు రాజు తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ ప్రొఫెసర్లను మళ్ళీ విధుల్లోకి తీసుకునే ఆలోచన విరమించుకోవాలి



**హన్మకొండ,తెలంగాణ ముచ్చట్లు :**
రిటైర్డ్ ప్రొఫెసర్లను మళ్ళీ విధుల్లోకి తీసుకునే ఆలోచనను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలి యూనివర్సిటీ విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. కాకతీయ యూనివర్సిటీలోని లైబ్రరీ ముందు వివిధ విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ యూనివర్సిటీల లో పనిచేసి రిటైర్మెంట్ అయినటువంటి ప్రొఫెసర్లను మళ్ళీ విధుల్లోకి తీసుకోవాలని ఆలోచనను రాష్ట్ర ప్రభుత్వం విరమించుకోవాలి. హయ్యర్ ఎడ్యుకేషన్ చైర్మన్ ప్రొఫెసర్ బాలకృష్ణారెడ్డి మీద అపారమైనటువంటి నమ్మకం ఉంది, ఈ రాష్ట్ర ప్రభుత్వం కూడా నిరుద్యోగుల పక్షాన ఆలోచించాలి, యూనివర్సిటీలలో పిజి, పిహెచ్డి, పిడిఎఫ్ ఉన్నత మైన విద్యను అభ్యసించిన అభ్యర్థులకు అన్యాయం చేసేవిధంగా ఉన్న ఆలోచనను విరమించుకోవాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని యూనివర్సిటీ లలో పార్ట్ టైం, పర్మినెంట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకానికి వెంటనే నోటిఫికేషన్ విడుదల చేయాలని, లేని పక్షంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని విద్యార్థి సంఘాలు, విద్యార్థులు నిరుద్యోగులు, విడతల వారీగా ధర్నాలు, రాస్తారోకోలు ఉద్యమాలు చేస్తామని, హెచ్చరించారు.కార్యక్రమంలో మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ కాకతీయ యూనివర్సిటీ ఇన్చార్జ్ డాక్టర్ వడ్డేపల్లి మధు, భారతీయ రాష్ట్ర సమితి హనుమ కొండ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ ఆరూరి రంజిత్, ఏబిఎస్ఎఫ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మంద నరేష్, కుడా కన్వీనర్ డాక్టర్ మద్దిరాల మోహన్ రెడ్డి, కుడా బాధ్యులు లాపాక సురేష్, అనిల్ సునీల్,రాజు, అనిత, రజిత శ్రావణి, సంధ్య, పాల్గొన్నారు.


## రోడ్డు ప్రమాదంలో డీఎస్పీ మృతి

**మేడ్చల్, తెలంగాణ ముచ్చట్లు :**
రోడ్డు ప్రమాదంలో డీఎస్పీ మృతి చెందిన సంఘటన సిద్దిపేట జిల్లా కుకునూర్‌పల్లి మండలంలో చోటుచేసుకుంది. కుకునూర్‌పల్లి ఎస్ఐ పి. శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం..మేడ్చల్ పోలీస్ ట్రైనింగ్ సెంటర్ వైస్ ప్రిన్సిపాల్ డీఎస్పీ బి.జవహర్ లాల్(50) సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలోని రాజ్‌గోపాల్ పేట గ్రామ శివారులోని ఫైరింగ్ రేంజ్‌లో ఇన్ సర్వీస్ కానిస్టేబుల్స్‌కు నిర్వహించిన ఫైర్ టెస్టింగ్‌ను పూర్తి చేసుకుని తిరిగి మేడ్చల్‌కు కారులో వెళ్తున్నారు. మార్గంమధ్యలో కుకునూర్‌పల్లి మండలం చిన్నకిష్టాపూర్ చౌరస్తా వద్ద చిన్నకిష్టాపూర్ గ్రామం వైపు నుంచి వస్తున్న కారు ఎలాంటి సిగ్నల్స్ ఇవ్వకుండా రాజీవ్ రహదారిపై హైదరాబాద్ వైపు తిప్పడంతో ఆ కారును తప్పించబోయి సడన్ బ్రేక్ వేయడంతో అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న అడ్వటైజ్మెంట్ బోర్డును ఢీకొట్టింది. కారులో ఉన్న డీఎస్పీ బి. జవహర్ తలకు, ఛాతీలో గాయాలు గాక కారు డ్రైవర్ కాళ్లకు, చేతులకు తీవ్రగాయాలయ్యాయి. వారి వెనుకే వస్తున్న మేడ్చల్ పిటిసీ సిబ్బంది వారిని ములుగు మండలంలోని లక్ష్మక్కపల్లి గ్రామ శివారులోని ఆర్వీఎం ఆసుపత్రికి తరలించారు. డీఎస్పీ జవహర్ లాల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. పోస్టు మార్టం నిమిత్తం మృతదేహాన్ని గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

## ఈస్ట్ జోన్ డీసీపీగా అంకిత్ కుమార్

**వరంగల్, తెలంగాణ ముచ్చట్లు :**
రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఈస్ట్ జోన్ నూతన డీసీపీగా అంకిత్ కుమార్ శనివారం బాధ్యతలు చేపట్టారు. ఈ రోజు ఉదయం ఈస్ట్ జోన్ కార్యాలయమునకు చేరుకున్న అంకిత్ కుమార్ డీసీపీ రవీందర్ నుండి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఈస్ట్ జోన్ పరిధిలోని అధికారులు నూతన డీసీపీని మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పాగుచ్చాలను అందజేసి అభినందనలు తెలిపారు.

## పదో తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ



**తుంగతుర్తి , తెలంగాణ ముచ్చట్లు :**
నాగారం మండలం ఫణిగిరి గ్రామంలో పాఠశాలలో చదువుకున్న 2003 -2004 పదవ తరగతి పూర్వ విద్యార్థి పండి నరేష్ (లాయర్) తండ్రి దశరథ శుక్రవారం ప్రస్తుతం పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఎగ్జామ్ ఫ్యాడ్స, కం బాక్సులు స్కేల్, పెన్. పెన్సిల్ అందజేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు ఎలాంటి ఒత్తిడి లేకుండా రాసి మంచి ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు మంచి పేరు తేవాలని అన్నారు. అలాగే విద్యార్థులు చదువులో అలాగే క్రీడల్లో రాణించి ఉన్నత శిఖరాలను అవరోదించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు మస్పూద్, హిందీ పండిట్ రమేష్, గ్రామ యువజన నాయకులు సంపతి నరసయ్య, పంది వేణు, ఎర్ర అశోక్, కొమిరె పవన్, పండి ప్రభాకర్, బోడ బాలు, పండి నరేష్, పరశురాం మురళి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎ.ఎన్ అడ్వకేట్ కార్యాలయం ప్రారంభం

**కుత్బుల్లాపూర్, తెలంగాణ ముచ్చట్లు:**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట పాపిరెడ్డినగర్‌లో అడ్వకేట్స్ ఆమని నరేష్ దంపతులు ఏర్పాటు చేసిన ఏఎన్ అడ్వకేట్ నూతన కార్యాలయ ప్రారంబోత్సవానికి జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ కె జగన్ ముఖ్యఅతిథిగా హాజరై అడ్వకేట్‌తో కలిసి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్ సీనియర్ జర్నలిస్ట్ సుగ్రీవుడు, సీనియర్ జర్నలిస్టులు డప్పు రామస్వామి, తొండ వెంకట్, ఎంహెచ్‌డి రాష్ట్ర అధ్యక్షులు మర్మముల మల్లేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు భాషాపాక యాదగిరి, దుర్గయ్య, బీసీ సంఘం నాయకులు సుధాకర్, ప్రవీణ్, వేణు, ఉపేందర్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.



# ఫైనల్లో ఇండియా ఓడిపోతే.. రోహిత్ శర్మ రిటైర్ అవుతాడా?

**తెలంగాణ ముచ్చట్లు, స్పోర్ట్స్**

చాంపియన్స్ ట్రోఫీ ఫైనల్లో ఒకవేళ ఇండియా ఓడిపోతే.. రోహిత్ శర్మ భవిష్యత్తు ఏంటన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఒకవేళ ఫైనల్లో ఇండియా ఓడిపోతే, కెప్టెన్ రోహిత్ శర్మ .. వన్డేలకు రిటైర్మెంట్ ప్రకటించే అవకాశాలు ఉన్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. దీనికి సంబంధించిన కథనాన్ని ఓ మీడియా రాసింది. ఇటీవల ఆస్ట్రేలియా సిరీస్‌లో ఓటమి తో రోహిత్ తీవ్ర వత్తిడికి లోనైన విషయం తెలిసిందే. అయితే ఆదివారం జరిగే సీటీ ఫైనల్లో న్యూజిలాం డ్‌ను ఇండియా ఢీకొట్టనున్నది. ఫైనల్లో ఒకవేళ ఇండియా గెలిస్తే, అప్పుడు రోహిత్ శర్మ తన కెరీర్‌ను మరింత కాలం పొడిగించే అవ కాశాలుఉన్నాయని ఆ రిపోర్టులో పేర్కొన్నారు. 2024లో టీ 20 వరల్డ్‌కప్ గెలిచిన తర్వాత.. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రవీంద్ర జడేజాలు.. ఆ ఫార్మాట్‌కు గుడ్ బై చెప్పేశారు. కేవలం రెండు ఫార్మాట్లు ఆడేందుకు మాత్రమే ఆసక్తి చూపారు. అయితే చాంపియన్స్ ట్రోఫీ తర్వాత మళ్లీ జూన్‌లో ఇంగ్లండ్‌లో ఇండియా పర్యటిస్తుంది. ఆ తర్వాత భారత్ పాల్గొనే అతిపెద్ద వన్డే టోర్నమెంట్ దగ్గర్లో ఏదీ లేదు. మళ్లీ 2027లో వన్డే వరల్డ్‌కప్ జరగనున్నది. అయితే చాంపియన్స్ ట్రో ఫీ తర్వాత వరల్డ్‌కప్‌కు మరీ ఎక్కువ సమయం ఉన్న కారణంగా.. జట్టులో ఆటగాళ్ల మార్పులు భారీగా చోటుచేసుకునే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. చాంపియన్స్ ట్రోఫీ ఫైనల్లో ఒకవేళ ఇండియా గెలిచినా, లేక ఓడినా.. తన భవిష్యత్తును నిర్ణయించుకునే అవకాశం పూర్తిగా రోహిత్ చేతుల్లో ఉంటుందని రిపోర్టు ద్వారా తెలుస్తోంది. ఒకవేళ ఇండియా గెలిస్తే, జట్టులో సభ్యుడిగా రోహిత్ కంటిన్యూ అవుతాడని పేర్కొన్నారు. కెప్టెన్సీ బాధ్యతలను మరొక్కరికి అప్పగించే అవకాశం ఉన్నది. హార్దిక్ పాం



డ్యా లేదా శుభమన్ గిల్‌కు కెప్టెన్సీ ఇవ్వనున్నారు.

# వర్షంవల్ల ఫైనల్ మ్యాచ్ రద్దయితే విజేతగా నిలిచేదెవరు..?



**తెలంగాణ ముచ్చట్లు, స్పోర్ట్స్**

రేపు జరిగే బిగ్ ఫైట్‌కు టీమిండియా సిద్ధమైంది. ఆదివారం ఛాంపి యన్స్ ట్రోఫీ ఫైనల్ మ్యాచ్‌లో న్యూ జిలాండ్‌తో తలపడనుంది. గ్రూప్ దశ నుంచి ఓటమి అనేదే లేకుండా ఫైనల్‌కు దూసుకొచ్చిన రోహిత్ సేన.. ఇంకొక్క మ్యాచ్ గెలిస్తే ట్రోఫీని సొంతం చేసుకుంటుంది. ఇప్పటికే గ్రూప్ దశలో జరిగిన మ్యాచ్‌లో టీమిండియా న్యూజిలాండ్‌ను ఓడించింది. ఫైనల్‌లో కూడా అదే పెర్ఫార్మెన్స్‌ను రిపీట్ చేయాలని రోహిత్ సేన భావిస్తోంది.అచ్చొచ్చిన దుబాయ్‌లో అదరగొట్టాలని ఉవ్విళ్లూరుతోంది. అయితే వరుణుడు ఇప్పుడు రెండు జట్లను కలవర పెడుతున్నాడు. ఒకవేళ వర్షం కారణంగా ఫైనల్ మ్యాచ్ రద్దయితే వర్షం పడితే ఛాంపియన్‌గా ఎవరిని ప్రకటిస్తారనేది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. కాగా ఇప్పటివరకైతే ఫైనల్ మ్యాచ్‌కు వర్షం ముప్పు ఎదురయ్యే పరిస్థితి లేదని వాతావరణ నిపుణులు అంటున్నారు. పూర్తిగా 100 ఓవర్ల మ్యాచ్ సాధ్యమేనని చెబుతున్నారు. అయితే దుబాయ్‌లో ఈ మధ్య వాతావరణం అంచనాలకు అందని విధంగా మారిపోతోంది. ఈ నేపథ్యంలో ఒకవేళ వర్షం కురిసి మ్యాచ్ రద్దయితే పరిస్థితి ఏమిటి..? ఏ జట్టును విజేతగా ప్రకటిస్తారు..? వర్షం కారణంగా మ్యాచ్ రద్దవడం భారత్‌కు ప్లస్సా.. మైనస్సా..? అనే చర్చలు ఇప్పుడు ఊపందుకున్నాయి. అయితే ఫైనల్ మ్యాచ్‌కు రిజర్వ్ డే ఉంది. ఒకవేళ ఆదివారం మ్యాచ్ సాధ్యం కాకపోతే సోమవారం నిర్వహిస్తారు.మ్యాచ్ జరిగే ఆదివారం తోపాటు రిజర్వ్ డే అయిన సోమవారం కూడా ఐసీసీ రెండు గంటల అదనపు సమయాన్ని కేటాయించింది. అంటే వర్షం కారణంగా మ్యాచ్ సాధ్యం కాకపోతే అదనంగా మరో రెండు గంటలపాటు కూడా ఎదురు చూస్తారు. ఆ రెండు గంటల్లో కూడా మ్యాచ్ సాధ్యం కాకపోతే భారత్–న్యూజిలాండ్‌ను సంయుక్త విజేతలుగా ప్రకటిస్తారు. రెండు జట్లు ట్రోఫీని షేర్ చేసుకోవాల్సి ఉంటుంది. కానీ వరుణుడు ఏం చేస్తాడో చూడాలి..!



# పట్టుదలతో ఉన్న టీమ్ ఇండియా


**తెలంగాణ ముచ్చట్లు, స్పోర్ట్స్**

ప్రతిష్ఠాత్మక చాంపియన్స్ ట్రోఫీని ముచ్చటగా మూడోసారి దక్కించుకోవాలన్న పట్టుదలతో ఉన్న టీమ్‌ఇండియా అందుకు తగ్గట్లు వ్యూహాలు రచిస్తున్నది. మెగాటోర్నీలో ఓటమి అన్నది ఎరుగకుండా అజేయంగా దూసుకెళుతున్న రోహిత్‌సేన..ఫైనల్లో న్యూజిలాండ్‌ను ఎదుర్కొనుంది. ఇందుకోసం టీమ్‌ఇండియా క్రికెటర్లు ప్రాక్టీస్‌లో చెమటోడుస్తున్నారు.ఐసీసీ మెగాటోర్నీల్లో తమకు కొరకరాని కొయ్యగా మారిన కివీస్‌కు ఎలాగైనా చెక్ పెట్టాలన్న ఉన్న భారత్ శుక్రవారం ప్రాక్టీస్‌లో మునిగి తేలింది. లీగ్ దశలో న్యూజిలాండ్‌ను ఓడించిన టీమ్‌ఇండియా అదే రీతిలో ఆదివారం జరిగే పోరులోనూ సత్తాచాటాలని చూస్తున్నది. చాంపియన్స్ ట్రోఫీలో తమ మ్యాచ్‌లన్నీ దుబాయ్‌లో ఆడుతుండటం మనకు కలిసొచ్చే అంశం కాగా, కివీస్‌కు ఇక్కడి పరిస్థితులు కొత్తగా ఉన్నాయి. ఇదిలా ఉంటే బలబలాల పరంగా చూస్తే ఇరు జట్లు సమవుజ్జీలుగా కనిపిస్తున్నా..మ్యాచ్ రోజు అదృష్టం ఎవరిని వరిస్తుందనేది ఆసక్తికరంగా మారింది.ప్రస్తుత టీమ్ ఫామ్ చూస్తే బ్యాటింగ్, బౌలింగ్ పరంగా కివీస్ కంటే మెరుగ్గా కనిపిస్తున్నది. బ్యాటింగ్‌లో కోహ్లీ, శ్రేయాస్ అయ్యర్, రాహుల్, రోహిత్, గిల్, హార్దిక్ వీరిలో ఏ ఇద్దరు నిలదొక్కుకున్నా..మ్యాచ్ స్వరూపం మారిపోవడం ఖాయం. కివీస్ విషయానికొస్తే..రచిన్ రవీంద్ర, విలియమ్సన్ సూపర్ ఫామ్ మీదున్నారు. హెన్రీ గాయం జట్టును కలవరపెడుతున్నది.

# క్రికెటర్‌కి మద్దతుగా నిలిచిన జావేద్ అక్తర్


**తెలంగాణ ముచ్చట్లు, స్పోర్ట్స్**

టీమిండియా ఫాస్ట్ బౌలర్ మహమ్మద్ షమీ కొత్త వివాదంలో చిక్కుకున్న విషయం తెలిసిందే. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో భాగంగా ఆస్ట్రేలియాతో జరిగిన సెమీఫైనల్ మ్యాచ్ విరామ సమయంలో మహమ్మద్ షమీ ఎనర్జీ డ్రింక్ తాగడంపై కొందరు ముస్లిం మతపెద్దలు అతడిని తప్పుపట్టారు. రంజాన్ మాసంలో రోజా పాటించకుండా డ్రింక్ తాగి షమీ పాపం చేశాడని జమాత్ సంస్థ చీఫ్ మౌలానా షాబుద్దీన్ రిజ్వి ఆగ్రహం వ్యక్తం చేశాడు. రంజాన్ సందర్భంగా ప్రతి ముస్లిం యువకుడు, యువతి ఉపవాసం చేయాలని షరియత్ లో ఉందని.. ఎంతో ఆరోగ్యంగా ఉన్న షమీ మ్యాచ్ ఆడుతూ ఎనర్జీ డ్రింక్ తాగి పెద్ద పాపం చేశాడని ఆరోపించాడు. అయితే ఈ విషయంపై షమీని కొందరు తప్పుపడుతుండగా.. మరికొందరు అతడికి మద్దతుగా నిలుస్తున్నారు.తాజాగా బాలీవుడ్ దిగ్గజ లిరిక్ రైటర్ జావేద్ అక్తర్ కూడా షమీకి మద్దతుగా నిలిచాడు. ఎక్స్ వేదికగా



జావేద్ స్పందిస్తూ.. షమీ సాహెబ్ ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో మీరు వాటర్ తాగడంపై కొందరూ మురు?లు విమర్శలు గుప్పిస్తున్నారు. ఆ మూరు?లను పట్టించుకోకండి. అది వాళ్ల పని కాదు. మనందరినీ గర్వపడేలా చేస్తున్న గొప్ప భారత జట్టులో మీరు ఒకరు. నీకు టీమ్ మొత్తానికి నా శుభాకాంక్షలు అంటూ జావేద్ తెలిపాడు. మరోవైపు షమీ బంధువు ముంతాజ్ కూడా అతనికి మద్దతుగా నిలిచాడు.

# అంతర్జాతీయ చెస్ యవనికపైకి మరో భారత యువ సంచలనం



**తెలంగాణ ముచ్చట్లు, స్పోర్ట్స్**

అంతర్జాతీయ చెస్ యవనికపైకి మరో భారత యువ సంచ లనం దూసుకొచ్చింది. తమిళనాడుకు చెందిన 25 ఏళ్ల అరవింద్ చిదంబరం ప్రేగ్ మాస్టర్స్ చెస్ టైటిల్ కొల్లగొట్టాడు. గ్రాండ్‌మాస్టర్ అరవింద్ చిదంబరం 9 రౌండ్ల ఈ టోర్నమెంట్ .చివరి గేమ్‌ను డ్రాగా ముగించాడు. టర్కీకి చెందిన ఎడిజ్ గురెల్‌తో తొమ్మిదో రౌండ్‌లో 39 ఎత్తుల అనంతరం చిదంబరం పాయింట్ పంచుకున్నాడు. దాంతో మొత్తం ఆరు పాయింట్లతో చిదంబరం విజేతగా నిలిచాడు. అరవింద్‌కు ఇది తొలి అంతర్జాతీయ టైటిల్ కావడం విశేషం. మరో భారత గ్రాండ్‌మాస్టర్ ప్రజ్ఞానంద (5) ఆఖరి రౌండ్‌లో అనిష్ గిరి చేతిలో పరాజయం చవిచూశాడు. ఐదు పాయింట్లతో ప్రజ్ఞానంద రెండో స్థానంతో టోర్నీని ముగించాడు. ఇదే టోర్నమెంట్ చాలెంజర్స్ విభాగంలో ఉజ్బెకిస్థాన్ గ్రాండ్‌మాస్టర్ యకుబేవ్ టైటిల్ దక్కించుకున్నాడు. ఈ విభాగంలో తలపడిన భారత జీఎం దివ్యా దేశ్‌ముఖ్ (3 పాయింట్లు) తొమ్మిదో స్థానంతో నిరాశ పరిచింది.



# ఫైనల్‌కు ముందు భారత స్టార్ ప్లేయర్‌కు గాయం..

**తెలంగాణ ముచ్చట్లు, స్పోర్ట్స్**

ఎంతో రసవత్తరంగా సాగి, క్రికెట్ ప్రేమికులను ఆకట్టుకున్న ఛాంపియన్స్ ట్రోఫీ చివరి అంకానికి చేరుకుంది. ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌కు సమయం దగ్గర పడుతోంది. భారత్, న్యూజిలాండ్ జట్లు హోరాహోరీ పోరుకు సిద్ధమవుతున్నాయి. మెగా ఫైనల్ కోసం దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. అయితే కీలక ఫైనల్ మ్యాచ్‌కు ముందు టీమిండియా స్టార్ ప్లేయర్ విరాట్ కోహ్లీకి గాయం అయినట్టు వార్తలు వస్తున్నాయి.ఫైనల్‌కు ముందు జరగాల్సిన ప్రాక్టీస్ సెషన్‌కు కోహ్లీ దూరమయ్యాడని, అతను గాయంతో ఇబ్బంది పడుతున్నాడని ఓ వార్తా సంస్థ పేర్కొంది. ప్రాక్టీస్ సెషన్‌లో పేసర్ బౌలర్‌ను ఎదుర్కొంటున్న టైమ్‌లో విరాట్ కోహ్లీకి గాయమైందని తెలుస్తోంది. బౌలర్ వేసిన బంతి నేరుగా మోకాలికి తగలడంతో కోహ్లీ మైదానాన్ని వీడినట్టు సమాచారం. గాయం అయిన చోట ఫిజియో చేత ప్రాథమిక చికిత్స చేయించుకున్నట్టు తెలుస్తోంది. గాయం తగిలిన చోట పెయిన్ కిల్లర్ స్ప్రే చేసి, బ్యాండేజ్ చుట్టారని, ఆ వెంటనే కోహ్లీ విశ్రాంతి తీసుకునేందుకు వెళ్లిపోయాడని సమాచారం .కీలక ఫైనల్ మ్యాచ్‌కు ముందు కోహ్లీ గాయపడ్డాడన్న వార్త రావడంతో అభిమానుల్లో టెన్షన్ మొదలైంది. అయితే కోహ్లీకి అయిన గాయం అంత తీవ్రమైనది కాదని తెలుస్తోంది. గాయం తీవ్రత తక్కువేనని ఫైనల్ మ్యాచ్‌కు కోహ్లీ సిద్ధంగా ఉంటాడని మేనేజ్‌మెంట్ ధీమాగా ఉంది. ఈ టోర్నీలో టీమిండియాకు కోహ్లీ ఎంత కీలకంగా మారాడో తెలిసిందే. ముఖ్యంగా ఛేజింగ్‌లో కోహ్లీ కీలకంగా వ్యవహరిస్తూ జట్టును విజయతీరాలకు చేర్చుతున్నాడు.

# హర్లీన్ గెలిపించెన్!

**తెలంగాణ ముచ్చట్లు, స్పోర్ట్స్**

హర్లీన్ డియోల్ (70 నాటౌట్) అదరగొట్టడంతో మహిళల ప్రీమియర్ లీగ్‌లో గుజరాత్ జెయింట్స్ కీలకమైన విజయాన్ని అందుకుంది. వరుసగా మూడో గెలుపుతో ముంబై ఇండియన్స్‌ను వెనక్కునెట్టి పాయింట్ల పట్టికలో రెండో స్థానానికి చేరింది. తద్వారా మెగా టోర్నీలో తొలిసారి ప్లే ఆఫ్స్ దిశగా బలమైన అడుగు వేసింది. శుక్రవారం ఉత్కంఠ భరితంగా జరిగిన మ్యాచ్‌లో ఐదు వికెట్లతో టేబుల్ టాపర్ ఢిల్లీ క్యాపిటల్స్‌కు గుజరాత్ షాకిచ్చింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఢిల్లీ 20 ఓవర్లలో 177/5 స్కోరు చేసింది. మెగ్‌లానింగ్ (57 బంతుల్లో 15 ఫోర్లు, సిక్స్‌తో 92), షఫాలీ వర్మ (27 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్స్‌లతో 40) మాత్రమే రాణించారు. శిఖా పాండే రెండు వికెట్లు పడగొట్టింది. ఛేదనలో గుజరాత్ 19.3 ఓవర్లలో 178/5 స్కోరు చేసి విజయం అందుకుంది. హర్లీన్ డియోల్ (49 బంతుల్లో 9 ఫోర్లు, సిక్స్‌తో 70 నాటౌట్) సత్తా చాటగా, బేత్ మూనీ (35 బంతుల్లో 6 ఫోర్లతో 44), డాటిన్ (10 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లతో 24) మెరిశారు. శిఖా పాండే, జెస్ జొనాసెన్ చెరో రెండు వికెట్లు తీశారు. ఏ మాత్రం ఆశల్లేని పరిస్థితులనుంచి జట్టును విజయపథంలో నడిపిన హర్లీన్ 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'గా నిలిచింది. ఇక..ఇంతకుముందే ప్లేఆఫ్స్‌కు చేరిన ఢిల్లీ..లీగ్ దశను పరాజయంతో ముగించింది. మరోవైపు గుజరాత్ విజయంతో యూపీ వారి

Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala, Dharmasag Hanmakonda, 506151.Editor:BOLLEPAKA RAJESH. RNI:TELTEL/2013/ 88710. Contact: 9493669669. Email: telanganamuchatlu.in@gmail.com.Website : www.telanganamuchatlu.in